జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 | సంచిక :233 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 09 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



2లో..

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు




2లో..

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం
పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు
భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
సమర్థంగా తిప్పికొట్టిన రోణ దళాలు
ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు
భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్





# పునర్విభజన చట్టంలో అమరావతి

రాజధాని భూ కేటయింపులకు అనుమతి
తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చ
తీరప్రాంత ,రక్షణరంగ పరిశ్రమల రక్షణకు చర్యలు
జగన్ హయాం నాటి మూడు తీర్మానాలు వెనక్కి
అమరావతికి వచ్చిన మోడీకి కృతజ్ఞతలు
ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు
ఎపి కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు

**అమరావతి:** పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరు బాగుందని, దేశ ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఈ పేరు ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని పలు సంక్షేమ పథకాలకు మంచి పేర్లు పెట్టేలా దృష్టిపెట్టాలని నిర్ణయించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ, మచిలీపట్నం, నాగాయలంకలలో వంటి ప్రదేశాల్లో భద్రత, కార్యాచరణపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతాల్లో భద్రతకు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం పెంపు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యుటీ– విధానంలో చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 3 చట్టసవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాని క్యాబినెట్‌లో నిర్ణయించారు. మరోవైపు, ప్రధాని నరేంద్రమోడీ ఏపీ టూర్ లో ప్రధాన వేదిక పై సీటింగ్ ఏర్పాటు– పై మంత్రి వర్గంలో చర్చకు వచ్చిందట.. కేంద్ర మంత్రులను ఒక వైపు.. ఏపీ మంత్రులను మరోపక్క కూర్చునేల ప్రోటోకాల్ జాగ్రత్తలు తీసుకోవాల్సిందన్న సీఎం చంద్రబాబు. తన పక్కన డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ సీట్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిందన్నారు.. మరోసారి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు..ఇక, జలవనరుల శాఖలో కంపెనీల చట్టం కింద జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది.




2లో..

## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శంకుస్థాపన

ఆవిష్కరణలు పెట్టుబడులతో భవిష్యత్‌కు బాటలు
కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెల్లడి

## మూడేళ్లు గట్టిగా పోరాడితే ప్రభుత్వం మనదే

అప్పుడే ఏడాది పూర్తి చేసుకున్న కూటమి
కళ్లు మూసి తెరిచే లోగా మూడేళ్లు పూర్తవుతాయి
ఏడాదిలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చేసింది
పార్టీ నేతల సమావేశంలో వైకాపా అధినేత జగన్

మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోం..

2లో..



## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
ఖమ్మంలో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శంకుస్థాపన
పాల్గొన్న నలుగురు మంత్రులు

2లో..

తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు.






## పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా

2లో..

శవపేటికలపై పాక్ జెండాలు కప్పడంలో అర్థం ఏమిటో
పాకిస్థాన్‌లో ఇలాంటి ఆచారం ఉందేమో
ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ దాడులు
గతంలో దాడులకు సంబంధించిన వివరాలు ఎన్నో ఇచ్చాం
పాక్ దేనికి సరైన సమాధానం ఇవ్వలేక పోయింది
విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి





2లో..

## ఎసౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక

విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ



2లో..

## తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

అందాల పోటీల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
ఆయా ప్రాంతాలను సందర్శించేలా కార్యక్రమాలు

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సీఎం రేవంత్

2లో..



# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కాని పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరఫున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బంధోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎల్లి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలపక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్తాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్యా ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్తాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ ÷-టస్రైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

న్యూఢిల్లీ: భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు- భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు- విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మోర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు-, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు- పాకిస్థాన్ ప్రకటించింది.

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

ఖమ్మం: ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ-వర్ సెంటర్ ఏర్పాటు- చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు- చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు- చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్స్‌లు విద్యార్థులకు అందుబాటు-లో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఎసౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక

న్యూఢిల్లీ: భారత్-పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు దిల్లీకి వచ్చి రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు- తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్-పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు.. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటు-వంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు.

# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శంకుస్థాపన




తిరుపతి: ఆవిష్కరణ, పెట్టుబడి కలిసేచోట భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామన్నారు. ఈరోజు ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాదు.. ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు కంటే పెద్దది. ఇది రాష్ట్రంతో పాటు- దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. రూ. 5వేల కోట్లకు పైగా పెట్టుబడితో రాష్ట్రానికి ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను ఎల్జీ తీసుకొచ్చింది. 'మేడ్ ఇన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్' వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుందని లోకేశ్ అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా శ్రీసిటీ- యూనిట్‌లో ఎల్జీ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు, ఏపీ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంతో పాటు- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని లోకేశ్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ ఇగురువారం పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు- చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ- ఏర్పడనుందని లోకేశ్ అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ- పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు-కు అన్ని రకాలుగా తోడ్పాటు- అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. శుక్రవారం సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు. విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ భేట-కి మరో మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఈ మేరకు మంత్రులు ముందస్తు అనుమతి పొందారు.

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

హైదరాబాద్: హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.


# తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

**హైదరాబాద్:** అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణ లోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామిణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామిణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామిణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది.

ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామిణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు- తెలంగాణ గ్రామిణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది.

కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామిణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామిణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్టు థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు.

# పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా



న్యూఢిల్లీ:పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలను ఆయన ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ జాగ్రత్తగా ఎంచుకున్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాద లక్ష్యాలపైనే అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. 'ఈ దాడుల్లో ఎవరైనా పౌరులు చనిపోతే, ఈ చిత్రం మీ అందరికీ ఎలాంటి సందేశాన్ని పంపుతుందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది అడగాల్సిన ప్రశ్న. పౌరుల అంత్యక్రియల్లో శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి, ప్రభుత్వ గౌరవం ఇవ్వడం కూడా వింతగా ఉంది. హతమైన వ్యక్తులు ఉగ్రవాదులే. అలాంటి ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు బహుశా పాకిస్థాన్‌లో ఒక ఆచారం కావచ్చు. ఇది మాకు పెద్దగా అర్థం కాలేదు' అని అన్నారు. అలాగే మతపరమైన ప్రదేశాలపై భారత్ దాడి చేసిందన్న పాకిస్థాన్ ఆరోపణలను కూడా విక్రమ్ మిస్రి ఖండించారు. ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. కేవలం ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు సాగాయని అన్నారు. ఇకపోతే పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు. ఈ పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని ఆర్‌టిఎ ప్రకటించిందని, అది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్‌లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నదే పాకిస్తాన్ అన్నారు. ముంబై సహా భారత్ లో జరిగిన పలు దాడులపై పాక్ హస్తం ఉందన్నారు. ఉగ్రవాదుల డిఎన్ఎ రికార్డులు, వారి అడ్రస్సులు పాక్‌కు అందించామని.. కానీ పాకిస్తాన్ ఏ అంశంలోనూ స్పందించేదని పేర్కొన్నారు. పాక్ ఏ తీవ్రతతో దాడి చేసిందో అదే తీవ్రతతో ప్రతిదాడి చేశామన్నారు. ఉగ్రసంస్థ గురించి ఐరాసకు పూర్తి సమాచారం ఇచ్చామని తెలిపారు.

# మూడేళ్లు గట్టిగా పోరాడితే ప్రభుత్వం మనదే

అమరావతి: మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి.. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోం.. మనం అధికారంలోకి వచ్చాక, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు..వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ-, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ-, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీ-సీలతో పాటు- ఆయా జిల్లాల ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. నాడు-నేడు లేదు. ఇంగ్లీస్ మీడియం లేదు... పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్ద సక్రమంగా లేదు.. గవర్నమెంట్ బడులు రివర్స్‌లోకి వెళ్లాయి.. పిల్లలు ఎదగాలంటే, ఆ కుటు-ంబం బాగు పడాలంటే, ఆ పిల్లవాడు బాగా చదవాలి అన్నారు వైఎస్ జగన్.. మన ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యాదీవెన ఇచ్చాం. అందుకే ప్రతి మూడు నెలలకు 700 కోట్లు-, అలా ఏటా 2800 కోట్లు-, వసతి దీవెన కింద మరో 1100 కోట్లు- ఇవ్వాలి.. ఇచ్చాం. కానీ, ఈ పెద్దమనిషి చంద్రబాబు గత ఏడాది 3900 కోట్లకు బదులు 700 కోట్లు- మాత్రమే ఇచ్చాడు.. ఈ ఏడాది ఏమీ ఇవ్వలేదు. దీంతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు.. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మనం పక్కాగా అమలు చేశాం.. ఇంకా ఆరోగ్య ఆసరా అమలు చేశాం. ఆరోగ్యశ్రీకి నెలకు 300 కోట్లు- కావాలి. రూపాయి ఇవ్వలేదు.. ఆరోగ్య ఆసరా ఇవ్వడం లేదు. దీంతో పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సి వస్తోంది.. రైతులకు ఏ పంటకూ గిట్టు-బాటు- ధర రావడం లేదు. రైతు ఈరోజు దళారుల పాలయ్యాడు. టమోటా కిలో 2 కూడా రావడం లేదు. ఆర్బీకేలు నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యం జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం కనిపించేది. సీజన్ ముగిసేలోగా వారిని ఆదుకునే వాళ్లం.. ఇప్పుడు విచ్చలవిడిగా ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది.

## ఉత్తమ బోధన అందించే విధంగా చర్యలు

**ఉదయం న్యూస్ వనపర్తి**



వచ్చే సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలలో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు... ( నేడే గురువారం) వనపర్తి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులు ప్రధాన ఉపాధ్యాయులతో 10వ తరగతి పరీక్ష ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. విద్యాపర్తిగా పేరుగాచిన వనపర్తి జిల్లా 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో 29 స్థానం పొందటం ఏమాత్రం ఆమోదయోగ్యంకాదని కలెక్టర్ మొండి పడ్డారు. ఉత్తీర్ణతలో వెనకబడ్డ ఉపాధ్యాయులను పిలిపించి శిక్షణ కార్యక్రమం చేపట్టాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అదే విధంగా ప్రస్తుతం తొమ్మిదో తరగతి లో గణితం లో వెనకబడి ఉన్న విద్యార్థుల జాబితా సేకరించి జూన్ 12 నుంచి నెల రోజుల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. వచ్చే పదో తరగతి వార్షిక పరీక్షలో ఏ యొక్క విద్యార్థి ఫెయిల్ కావడానికి వీలు లేదు అని ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని విద్యార్థులకు తగిన రీతిలో బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు ఫెయిల్ అయితే సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గన్ని. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. ఏ. సి. జి. గణేష్. మండల విద్యా అధికారులు. ఉపాధ్యాయులు విద్యార్థులు. విద్యార్థినిలు తదితరులు ఉన్నారు..

## మారేళ్ళలో ఉచిత కంటి వైద్య శిబిరం

**తుగ్గలి: ఉదయం న్యూస్:**




తుగ్గలి మండల పరిధిలోని మారేళ్ళ గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తుగ్గలి మండల టీడీపీ కన్వీనర్ ఆర్ తిరుపాలు నాయుడు ఆద్వర్యంలో స్థానిక గ్రామ టీడీపీ నాయకులు సమక్షంలో కర్నూల్ జిల్లా సుశీల నేత్రాలయ వారి సౌజన్యంలో గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తిరుపాలు నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు కంటి సమస్యలతో బాధ పడే వారికి పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషంగా ఉన్నదని, ఇందుకు మారెల్ల చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు యువత వచ్చి అనుభవమైన వైదులచేత కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట చంద్ర శేఖర్,జయంతి,టీడీపీ సీనియర్ నాయకులు ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడ్,మారేళ్ళ మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకటరాముడు, గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు దేవరింటి వెంకటరాముడు,ధనుంజయ, మద్దయ్య,మొర్రి శంకర్,బల్లె కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి సన్మానం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప డీసీసీబీ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ని గురువారం బద్వేలు లోని తన స్వగృహం లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్. రాజకీయాల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

## సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం:

### ఈనెల 17 లోగా మీ సేవలో దరఖాస్తు సమర్పించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన భూ భారతి రెవిన్యూ చట్టం, 2025 భూమి హక్కుల రికార్డు,ను తీసుకొచ్చిందని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ఈ లైసెన్స్డ్ సర్వేయర్లను జిల్లాల్లో నియమిస్తారని తెలిపారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ ఇప్పటికే నోటిఫికేషన్ ప్రచురించిందని తెలిపారు. 05.05.2025 నుండి 17.05.2025 వరకు



రాష్ట్రవ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించనుందని పేర్కొన్నారు. 26.05.2025 నుండి 26.07.2025 వరకు 50 పని దినాలు శిక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారి సహాయంతో ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం సర్వేయర్ల శిక్షణను అత్యంత జాగ్రత్తగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సు కింద పడి రిటైర్డ్ ఉద్యోగి మృతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఇరిగేషన్ శాఖలో వాచ్మెన్ గా పనిచేస్తున్న గంధం శెట్టి నరసింహులు (70) కొన్ని సంవత్సరాలు క్రితం రిటైర్డ్ అయ్యారు, వారు వారి పనుల కోసం ఉదయం గానుగ పెంట నుండి ఆర్టీసీ బస్సులో బయలుదేరి బద్వేల్ కు వచ్చారు, అయితే ఆర్టీసీ బస్టాండులో బస్సు దిగి అతను బ్లైండ్ కాబట్టి కొంత సమయం పడడంతో అక్కడినుండి ప్రధాన రహదారి చేరుకోవడంతో అప్పుడే బస్టాండ్ లో నుంచి బస్సు మరల గానుగ పెంట కు బయలుదేరి వస్తూ ఉండగా మలుపు తిరిగే వద్ద అదే వ్యక్తిపై ముందు చక్రం ఎక్కడంతో నరసింహులు అక్కడికక్కడే మృతి చెందారు, దీంతో 20 నిమిషాలపాటు పూర్తిస్థాయిలో ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న బద్వేల్ అర్బన్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సును పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాఫిక్ యధావిధిగా వాహనాలు వెళ్లే విధంగా పోలీసులు చొరవ తీసుకున్నారు మృతదేహాన్ని బద్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలింపు.



## నేడు అరకులో శాప్ చైర్మన్ రవినాయుడు పర్యటన

**(అరకులోయ ఉదయం న్యూస్)**

అరకులోయ లో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు అరకుకు రానున్నారు. అరకులోని ఏపీ ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ను రవినాయుడు సందర్శిస్తారు. మధ్యాహ్నం అరకులోని అంజోండా గ్రామంలో ఏపీ ట్రైబల్ స్కూల్కు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం. గిరిజన ప్రాంతంలో అనేకమంది క్రీడారంగ ప్రతిభవంతులు, క్రీడారంగంలో అనుభవజ్ఞులు ఉన్నారు. వారంతా ఈ కార్యక్రమానికి హాజరై గిరిజన ప్రాంతంలో క్రీడారంగా అభివృద్ధికి సంబంధించిన సలహాలు సూచనలు తెలియజేయాలని కోరారు

## అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులు రూ 20 వేలు ఆర్థిక సహాయం పొందేందుకు రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ రమాదేవి, వ్యవసాయ అధికారి పవన్ కుమార్ లు తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో విఆర్వోలు, ఏఈఓ లు, ఎంపీఈవోలు,సచివాలయం అగ్రికల్చర్ సహాయకులతో సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కొరకు రైతులు ఆధార్ కార్డు, వన్ బి,అడంగల్ జిరాక్స్ పత్రాలను సంబంధిత రైతు సేవా కేంద్రం నందు ఇచ్చి తమ పేర్లు నమోదు చేయించుకోవాలని వారు తెలిపారు. అలాగే కౌలుదారులు కూడా సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో కౌలు రైతు కార్డులను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, మండల సర్వేయర్ సుధాకర్, సచివాలయ ఉద్యోగులు,వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ లో కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



2014- 23 మధ్య గత 10 సంవత్సరాల్లో హుస్నాబాద్ నియోజకవర్గానికి 1237 డబుల్ బెడ్ రూం లు సంక్షన్ చేయగా అందులో 443 మాత్రమే ప్రజలకు హ్యాండ్ ఓవర్ చేశారు. ఆ 443 లో 243 అప్పటి సీఎం ముల్కానూరు లో ఇల్లు కోలగొట్టబడి కేటాయించిన ఇల్లు 200,10 ఏళ్లలో నియోజకవర్గంలోని మండలాల్లో భీమదేవరపల్లి, సైదాపుర్, ఎల్కతుర్తి, కొహెడ, అక్కన్నపేట లో సున్నా ఇల్లు కట్టారు. హుస్నాబాద్ లో 163 ఇల్లు నిర్మించారు20 ఇల్లు సైదాపూర్ లో నిర్మాణంలో ఉన్నాయని చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందివీటిని పేదలల్లో పేదలకు ఇవ్వాలని నిర్ణయించాం. వచ్చే రెండు నెలల్లో మళ్ళీ 3500 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయి గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా అర్హుల ఎంపిక జరుగుతుంది. గ్రామాల్లో అర్హుల పేర్లు డిస్ ప్లే చేయాలిక్షేత్ర స్థాయిలో ఈ పథకం అర్హులకు చేరాలి అన్యాయం జరిగితే చర్యలు తప్పవుఇళ్ల ఎంపిక వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు ఉపయోగపడాలి. హుస్నాబాద్ నియోజకవర్గంలో భూ భారతి మోడల్ గా అక్కనపేట మండలం ఎంపిక అయింది సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. సిద్దిపేట జిల్లాలో కొత్తగా 46 వేల మందికి రేషన్ ద్వారా సన్న బియ్యం వచ్చాయి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్ని హామీలు అమలు చేస్తున్నాం.

## నీటిపారుదల రంగం పటిష్టత పై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్ల ఏర్పాటు, చెరువులు, చెక్ డ్యాములు, కెనాల్లా మరమ్మత్తుల పై దృష్టి సారించాలని సూచన నీటిపారుదల శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే మేఘరెడ్డివనపర్తి నియోజకవర్గ పరిధిలో నీటిపారుదల రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్టపరిచేందుకు రూ. 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారుగురువారం వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటుచేసే రిజర్వాయర్లు, కాలువలు, లిఫ్టులతో పాటు అనేక మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 1323 కోట్ల రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేశామని ఇందుకు సంబంధించిన నివేదికలను పూర్తిస్థాయిలో తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు

గొల్లపల్లి రిజర్వాయర్బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్KLI, D5, D8 కాలువల పటిష్టత, విస్తరణ, స్ట్రక్చర్ల ఏర్పాటు, డిస్ట్రిబ్యూటరీ సిస్టం, బుద్ధారం కుడి, ఎడమ కాలువల పటిష్టత, గణపురం బ్రాంచ్ కెనాల్, కర్నే తండా లిఫ్ట్, కాశింనగర్ లిఫ్ట్ సంబంధించి పూర్తి వివరాలను సేకరించాలన్నారు

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులు కుంటలు చెక్ డ్యాముల నిర్మాణాలు మరమ్మత్తులను వెంటనే చెప్పటాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు కార్యక్రమంలో నీటిపారుదల శాఖ EE సత్యనారాయణ రెడ్డి, SE శ్రీనివాస్ రెడ్డి, DCE వెంకట్ రెడ్డి, EE లు కేశవరావు, జగన్మోహన్ రెడ్డి, DE లు నరేందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్, వెంకటరమణదేవి, రాజ్ కుమార్ కిరణ్ కుమార్ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు

## పాక్‌తో సరిహద్దుల వద్ద ట్టి నిఘా

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తరవాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. పాక్ ప్రతి దాడులకు పాల్పడుతుందనే సమాచారం మేరకు భారత్ అప్రమత్తం అయ్యింది. దాడులను ధీటుగా తిప్పికొట్టేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత వాయుసేన కూడా పూర్తి అప్రమత్తంగా ఉంది. మే 9వ తేదీ వరకు జోధ్‌పుర్, బికనేర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నాయి. ఇక్కడ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. ఇక పంజాబ్‌లో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. వీటిల్లో ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, ఫజ్లికా, అమృత్‌సర్, గురుదాస్‌పుర్, తార్న్ తరన్ ప్రాంతాల్లో 72 గంటలపాటు- స్కూళ్లను మూసివేశారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, ఇతర దళాల్లో సెలవులను రద్దు చేసి.. సిబ్బంది తక్షణమే విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి.

ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈసందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది. మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడింది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది.

## ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన

**ఉదయం న్యూస్ అహోబిలం**



ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిల క్షేత్రంలో వైశాఖ మాసాన్ని పురస్కరించుకొని వైశాఖమాస నృసింహ జయంతి బ్రహ్మోత్సవం 08.05.2025. ఈరోజు ఎగువ అహోబిలం లో నృసింహ జయంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జ్వాల నరసింహ స్వామికి నవ కలశ తిరుమంజనం,వాసంతిక పరిణయోత్సవం ( తిరు కళ్యాణం) నిర్వహించారు ఈ కళ్యాణంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ గారు పాల్గొని పట్టు వస్త్రాల సమర్పించి,కళ్యాణానికి వచ్చిన చెంచు మహిళలు చెంచు కులం లో ఉన్నవారికి మరియు భక్తులకు వస్త్రాలు ఇచ్చారు

## వివాహా వేడుకలకు హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించిన

**ఉదయం న్యూస్ వనపర్తి.**



మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిగద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు . ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన విష్ణు వర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు గద్వాల పట్టణంలోని బృందావన్ గార్డెన్స్లో జరిగిన అశోక వర్ధన్ రెడ్డి వెడ్స్ శిరీష ల వివాహానికి మరియు అనంత గార్డెన్స్ లో జరిగిన జైపాల్ రెడ్డి మేన కోడలు అశ్విత రెడ్డి వెడ్స్ అశోక వర్ధన్ రెడ్డిల వివాహానికి హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు..వీరితో పాటు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,నాగర్ దొడ్డి వెంకట రాములు, వెంకటేశ్వర రెడ్డి, విజయ్ కుమార్,చక్రధర్ రావు,కురవ పల్లయ్య,బీచుపల్లి,తిరుమల్,మరియు తదితరులు ఉన్నారు..

# ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన వీధి కుక్కల బెడద నుండి ఎప్పుడు ఉపశమనం కలిగిస్తారు:

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ





ఎస్ డి పి ఐ ఆళ్లగడ్డ అసెంబ్లీ నాయకులునిత్యం వీధి కుక్కల దాడిలో చిన్న పిల్లలు మృతి చెందుతున్నారు కానీ తగిన చర్యలు ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం తీసుకోవడం లేదు ఎందుకు ?కుక్కల ప్రాణాలకు ఉన్న విలువ మనుషుల ప్రాణాలకు లేదా?? ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం కుక్కల జనాభా పెరగకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటుంది అని నిలదీసిన ఎస్ డి పి ఐ (ఎస్ డి పి ఐ ) ఆళ్లగడ్డ నాయకులు ఎస్ డి పి ఐ ఆళ్లగడ్డ అసెంబ్లీ నాయకులు యూసుఫ్ మాట్లాడుతూ మొన్న బేతంచర్ల లో కుక్కల దాడిలో నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని ఇటువంటి సంఘటనలు ఈ మధ్యగా తరచూ జరుగుతున్నాయని కానీ ప్రభుత్వము ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోవడం లేదని ముఖ్యంగా కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఎందుకు చేయడం లేదని ఈ సందర్భంగా నిలదీశారు. అదేవిధంగా కుక్కల ప్రాణాల కన్నా మనుషుల ప్రాణాలకు విలువ లేదా అని ఈ కుక్కల బెడద నుండి జరుగుతున్న చావులకు ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రభుత్వాన్ని నిలదీశారు. నంద్యాల జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉండి కూడా ఇటువంటి దురదృష్ట ఘటనలు జరగడం చాలా బాధాకరమని దీనిపైన వెంటనే చర్యలు తీసుకుని మరొక్క ప్రాణం పోకముందే వీధి కుక్కల బెడదల నుండి ప్రతి మున్సిపాలిటీ వారు మరియు అధికార యంత్రాంగం కలసి పనిచేయాలని లేనిపక్షంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఎస్ డి పి ఐ )ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కార్మికుల సమస్యలు విస్మరించిన కూటమి ప్రభుత్వం.

## స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం.

## యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రబాబు

బద్వేలు ఉదయం ప్రతినిధి



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ- కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయకపోవడం, కార్మికులకు వెన్నుదన్నుగా ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలను ప్రోత్సహించాలనుకోవడం, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేయించడం కూటమి ప్రభుత్వనికి మంచిది కాదని,ఈ చర్యలన్నీ కార్మిక వర్గాన్ని విస్మరించడమేనని విమర్శించారు.స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ -ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్గ్రేషియాలు, మట్టి ఖర్చుల డబ్బులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరమని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హాస్యాస్పదమని, మరమ్మతులకు గురైన చెత్త తరలించు వాహనాలను మరమ్మత్తులు చేయించడంలో వంతులు వేసుకోవడం అధికారులకు తగదని ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ముడియం చిన్ని గంగనపల్లె నాగార్జున, షేక్ ఆదిల్, గంప సుబ్బరాయుడు, షేక్ మస్తాన్ బి,మూర ప్రసాద్, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కార్మికులు కలివేల విజయ్, అమిలిపోగు బాబు, దియ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల వ్యాపారాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు అరికట్టాలి:-

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)




కర్నూలు నగరంలో విద్యను వ్యాపారం చేస్తున్న బన్సల్, విసిడం, శ్రీలక్ష్మి, ఎడిఫై, పిల్ల ఓపెన్ మైండ్ , రవీంద్ర విద్యాసంస్థలు నగరంలో వేసినటువంటి కార్పొరేట్, ప్రవేట్ విద్యాసంస్థల బ్యానర్లను చించి వేస్తూ

సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్(ఎస్ ఎస్ ఏ ) రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ గౌడ్, డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ధనాపురం ఉదయ్,

ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ అసోసియేషన్(పి ఎస్ ఏ) రాష్ట్ర అధ్యక్షులు పాగంటి రాజు, రిపబ్లిక్ న్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఆర్ ఎస్ ఎఫ్) జిల్లా కార్యదర్శి మహేష్ C-క్యాంపు సెంటర్ నందు కరపత్రాలు మరియు ప్లెక్సీలు దహనం చేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా నగరంలో ఉన్నటువంటి పెద్దపెద్ద హోల్డింగ్లు అలాగే రంగురంగుల బ్యానర్లు , కరపత్రాలతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించి ముందస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో ప్రజా పరిష్కార వేదికలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చిన ఫలితం లేకపోయింది అన్నారు, అలాగే జిల్లా విద్యాశాఖ అధికారులకు, వినతి పత్రాలు ఇచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.

అలాగే ప్రవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్నారన్నారు .అందువల్ల కర్నూల్ నగరం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బ్యానర్లు తొలగిస్తూ మరియు ఆ బ్యానర్లను కాల్చి వేయడం జరిగింది ఇప్పటికైనా కలెక్టర్ గారు మరియు డీఈవో గారు, ఆర్ ఐ ఓ గారు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది . లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యాసంస్థల ముందు, అధికారుల ముందు ప్రత్యక్ష ఉద్యమాలు ఉధృతం చేస్తామని విద్యార్థి నాయకులు హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రవి సురేష్ మధు ప్రవీణ్ రాజేష్ అరుణ్ వికాస్ పాల్గొన్నారు.

# వచ్చే సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలలో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు...

ఉదయం న్యూస్ వనపర్తి




( నేడే గురువారం) వనపర్తి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులు ప్రధాన ఉపాధ్యాయులతో 10వ తరగతి పరీక్ష ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. విద్యాపర్తిగా పేరుగాచిన వనపర్తి జిల్లా 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో 29 స్థానం పొందటం ఏమాత్రం ఆమోదయోగ్యంకాదని కలెక్టర్ మొండి పడ్డారు. ఉత్తీర్ణతలో వెనకబడ్డ ఉపాధ్యాయులను పిలిపించి శిక్షణ కార్యక్రమం చేపట్టాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అదే విధంగా ప్రస్తుతం తొమ్మిదో తరగతి లో గణితం లో వెనకబడి ఉన్న విద్యార్థుల జాబితా సేకరించి జూన్ 12 నుంచి నెల రోజుల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. వచ్చే పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఏ యొక్క విద్యార్థి ఫెయిల్ కావడానికి వీలు లేదు అని ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని విద్యార్థులకు తగిన రీతిలో బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు ఫెయిల్ అయితే సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గన్ని. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. ఏ. సి. జి. గణేష్. మండల విద్యా అధికారులు. ఉపాధ్యాయులు విద్యార్థులు. విద్యార్థినిలు ఉన్నారు..

# కార్మికుల సమస్యలు విస్మరించిన కూటమి ప్రభుత్వం.

## స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం.

## యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రబాబు

బద్వేలు ఉదయం ప్రతినిధి




రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ- కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయకపోవడం, కార్మికులకు వెన్నుదన్నుగా ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలను ప్రోత్సహించాలనుకోవడం, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేయించడం కూటమి ప్రభుత్వనికి మంచిది కాదని,ఈ చర్యలన్నీ కార్మిక వర్గాన్ని విస్మరించడమేనని విమర్శించారు.స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ -ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్గ్రేషియాలు, మట్టి ఖర్చుల డబ్బులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరమని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హాస్యాస్పదమని, మరమ్మతులకు గురైన చెత్త తరలించు వాహనాలను మరమ్మత్తులు చేయించడంలో వంతులు వేసుకోవడం అధికారులకు తగదని ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ముడియం చిన్ని గంగనపల్లె నాగార్జున, షేక్ ఆదిల్, గంప సుబ్బరాయుడు, షేక్ మస్తాన్ బి,మూర ప్రసాద్, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కార్మికులు కలివేల విజయ్, అమిలిపోగు బాబు, దియ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో విద్యార్థులకు నృత్యం పోటీలు

-దుంబ్రిగుడ : ఉదయం న్యూస్



మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు నృత్యం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందంజ ఉండాలని ఆమె చెప్పారు. ప్రధానంగా విద్యార్థులకు తల్లితండ్రులు ప్రోత్సహించి గ్రంథాలయాల్లో పంపేందుకు శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. నిర్వహించిన నృత్యం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి



చాగలమరి పట్టణంలోని కస్తూర్బా మరియు ఎస్సీ గర్ల్స్ హాస్టల్ నందు ఆళ్లగడ్డ సబ్ యూనిట్ ఆఫీసర్ శివచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు దోమల నివారణలో భాగంగా ఆల్ఫా సై ఫర్ మైత్రిన్ -5%మందును పిచికారి చేయించడం జరిగింది. రానున్న వర్షాకాలం దృశ్య దోమలను అరికట్టేందుకు ఈ మందును పిచికారి చేయడం వల్ల దోమల వృద్ధి అనేది ఈ మందు అరికడుతుందని ఈ మందు ప్రభావం ఆరు నెలల వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా యస్ఓ సునీత, హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి,హెల్త్ అసిస్టెంట్ మనోహర్,రాముడు, సిహెచ్ గార్లేట్, లీలావతి దేవి, పుష్పలత మరియు ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది

# మాజీ సర్పంచ్ మానం గురవయ్యను పరామర్శించిన దారపనేని

ఉదయం,కనిగిరి - ప్రతినిధి



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మానం గురవయ్యను గురువారం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన గురవయ్య విజయవాడలోని కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి తిరిగి వచ్చారు. దారపనేని, మానం గురవయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై సమాచారం అడిగి తెలుసుకుని ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు.మిరియం సుబ్బరాయుడు, దారపనేని నరసింహారావు, మానం వెంగళరావు, బొడ్డు రవి, నాగం నాగరాజు తదితరులు మానం గురవయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# లెప్రసీ గలవారికి ఉచితంగా పాదరక్షల పంపిణీ

ఉదయం న్యూస్ చాగలమర్రి






చాగలమరి మండలంలోని చాగలమర్రి, పెద్ద వంగలి, మద్దూరు గ్రామాలలో లెప్రసీ పాత కేసుల గల వారికీ కాళ్లకు స్పర్శ లేకపోవడం వల్ల వారి కాళ్లకు పుండ్లు అనేవి ఏర్పడతాయి. అవి రాకుండా ప్రభుత్వం చే మైక్రో సెల్యులర్ రబ్బర్ చెప్పులు సంవత్సరానికి రెండు జతలు చొప్పున ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ ఆఫీసర్

ద్వారా నలుగురు వ్యక్తులకు ఉచితంగా చాగలమర్రి ప్రభుత్వ వైద్యాధికారి ఇమ్రాన్ చేతుల మీదుగా పాదరక్షలను అందించడం జరిగింది.ఈ చెప్పులను ధరించడం వల్ల లెప్రసీ కేసులు గల వారికి కాళ్లకు పుండ్లు రాకుండా జరుగుతుంది. మరియు చెప్పులకు బెల్టులు ఉండడం వల్ల కాళ్లకు చెప్పులు జారిపోకుండా ఉంటాయి.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి పాల్గొనడం జరిగింది.

# ఈవీఎం గోదాంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆప్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలిస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా చిగురు మామిడి మండలం సుదరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.

జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేపించి మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిగురు మామిడి మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు.

ఉదయం



# అమ్మవారి శోభయాత్ర

ఉదయం న్యూస్ వనపర్తి.



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి అమ్మవారి శోభాయాత్ర ప్రారంభమై పురివీధుల నుండి కోలాటాలతో అంగరంగ వైభవంగా జరిగినది వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం కన్వీనర్ పూరి బాలరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి పాల్గొని మాట్లాడుతూ వనపర్తి పట్టణ మహిళా సంఘం ఆధ్వర్యంలో పసుపుతో కోటి గౌరమ్మలు ఏర్పాటు చేయడం జరిగినది మహిళా సంఘం వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాగబండి యాదగిరి మారంబాలీ శ్వరయ్య ఆకుతోటా దేవరాజు దాచా శివకుమార్ లాగిశెట్టి అశోక్ వెంకటయ్య పూరి పాండు బచ్చు రాముఅమూర్తయ్య చిన్ని సురేష్ సి .శ్రీనివాసులు మహిళా సంఘం కార్యవర్గము పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి .

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డి గురువారం పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కొత్తకోట మండల కేంద్రంలోని BPR గార్డెన్ లో నిర్వహించిన వెల్టూరు గ్రామానికి చెందిన మూలమల్ల బీరన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి గార్డెన్స్ లో నిర్వహించిన రాజేష్ కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వద్దకు వెళ్లను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణం RG గార్డెన్స్ లో నిర్వహించిన నాకన్నా యాదవ్ కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారవనపర్తి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో నిర్వహించిన ఏర్పుల బాలస్వామి యాదవ్ కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ ZPTC వెంకటయ్య యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన

ఉదయం న్యూస్ వనపర్తి.



ఖమ్మం జిల్లాలో మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందిపది సంవత్సరాలు బిఆర్ ఎస్ ప్రభుత్వం వైద్య రంగానికి 5950 కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాది లో 11482 కోట్లు ఖర్చు చేసింది 90 లక్షల కుటుంబాల కు 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించాము గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులుఅన్నీ క్లియర్ చేస్తున్నాము రాష్ట్రం లో బిర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగానాని గాడిన పెడుతున్నాము బిఆర్ఎస్ ప్రభుత్వం లో నిర్లక్ష్యానిక గురైన విద్యా రంగానికి ప్రత్యేకం గా నిధులు కేటాయించాము రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటేడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోంది రాష్ట్రం లో రైతాంగానికి అండగా నిలిచి రుణమాఫీ చేశాము నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందజేస్తున్నాము ఖమ్మం జిల్లా లో సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నాము 9 వేల కోట్లుతో రాజీవ్ యువ వికాసంతో యువత నిరుద్యోగులను ఆదుకుంటున్నాము.

## దేశం యావత్తు గర్వపడేలా ఉంది సత్తా చాటిన ఇండియన్ ఆర్మీ జయహెూ డిసిసిబి ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ తొమ్మిది చోట్ల దాడులు చేసి తీవ్రవాదులను హతమార్చడం దేశం యావత్తు గర్వ పడేలా ఉందని ఉమ్మడి కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు భారత్ భూభాగంలోని సరిహద్దులో ఉన్న గ్రామాలపై లాంచర్లతో దాడులు చేయడం జరుగుతుందని భారత్ కేవలం తీవ్రవాద ఇళ్లపై మాత్రమే దాడులు చేసిందని ప్రజల ఇళ్లపై దాడులు చేయలేదని ఆయన తెలిపారు పాకిస్తాన్ మాత్రం కవింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు పాకిస్తాన్ మాత్రం భారత్ ప్రధానమంత్రి మోడీపై ప్రతీకారం తెచ్చుకుంటావని మసూద్ హెచ్చరికలు చూస్తుంటే పాకిస్తాన్ తీవ్రవాదులకు నిలయంగా మారిందని ఆయన తెలిపారు భారత్ సైనికులకు140 కోట్ల భారత్ ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని అలాగే ప్రపంచ దేశాల మద్దతు కూడా ఉందన్నారుసత్తా చాటిన ఇండియన్ ఆర్మీఇండియన్ ఆర్మీ తన సత్తాను ప్రపంచ దేశాలకు చాటు చెప్పిందని డిసిసిబి ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి అన్నారు జమ్మూ కాశ్మీర్ టూరిజం దెబ్బతీసేందుకు భారతదేశాన్ని విడగొట్టేందుకు పాల్గాం లో ఉగ్రదాడి చేశారని ఇది అత్యంత కిరాతకమైన చర్యాని తెలిపారు ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో కడప జిల్లా వ్యాప్తంగా ప్రజలు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మిఠాయిలు పంచిపట్టి ఆర్మీ జిందాబాద్ భారత్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారని ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు

## సాక్షి ఎడిటర్ ఇంట్లో సోదలు చేయడం అమానుషం

కౌతాళం ఉదయం న్యూస్::



సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పోలీసు అధికారులు సోదాలు చేయడం దారుణమని కౌతాళం పాత్రికేయులు తాసిల్దార్ కార్యాలయంలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ సోధాలు చేయడము తీవ్రంగా ఖండిస్తున్నామని కూటమీ ప్రభుత్వం వచ్చినపుడు నుంచి పత్రిక విలేకరులకు నానా రకాలుగా ఇబ్బందులు పెడుతూ పత్రిక స్వేచ్ఛకు బంగం కల్పిస్తున్నారని ఇలాంటివి సమాజ శ్రేయస్సుకు మంచిది కాదన్నారు. ఇలాంటివి సోదలు. సంఘటనలు ముందు ముందు ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. అనంతరం తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఖాజా, ఆరిఫ్,షకూర్,ముక్తర్ భాష,ఆచారి అంజి ఉన్నారు.

# జగన్ ప్రభుత్వంలోనే జరిగిన భారీ లిక్కర్ స్కామ్

విజయవాడ -: ( ఉదయం న్యూస్)



ఎమ్మెల్యే జగన్ కి సవాల్ విసిరిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ పై 24 గంటల్లో జగన్ సిబిఐ ఎంక్వైయిరీ కోరాలని డిమాండ్లిక్కర్ స్కామ్ పై సిబిఐ ఎంక్వైయిరీ కోరుతూ లేఖ రాసిన ఎంపి కేశినేని శివనాథ్ లిక్కర్ స్కామ్ ని డైవర్ట్ చేయటానికి జగన్ అండ్ బ్యాచ్ హైదరాబాద్ లో ప్రణాళికలుజగన్ ప్రభుత్వంలోనే జరిగిన భారీ లిక్కర్ స్కామ్గత ఆరేళ్లుగా విజయవాడ ఎంపిగా చేసిన ఓ వ్యక్తి జగన్ దగ్గర పాలేరుగా చేరాడుజగన్ ఆలోచనలను అమలు చేస్తున్న పాలేరు దుబాయ్, అమెరికాలో రెండు కంపెనీల ద్వారా డబ్బు తరలించినట్లువచ్చిన వార్తల్ని నిగ్గు తేల్చాలి

విజయవాడ : జగన్ పాలనలో జరిగిన రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ నుంచి దృష్టి మరల్చేందుకు జగన్ తో పాటు అక్కడ చేరిన విజయవాడ పాలేరు కలిసి అసత్య ఆరోపణలు చేస్తున్నారు. అంతే కాదు పది రోజుల క్రితం హైదరాబాద్ లో జగన్ పాలేరు తో పాటు మరో నలుగురు కలిసి డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు, తనపై బురద చల్లేందుకు వ్యూహారచన చేశారు. జగన్ రెడ్డి సాక్షి పేపర్ లో కేశినేని ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అమెరికా), కేశినేని గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ (దుబాయ్) ఈ రెండు కంపెనీలు ద్వారా డబ్బులు తరలించినట్లు జగన్ తోపాటు ఆయన పాలేరు ఆరోపించారు. అందుకే ఈ రెండు కంపెనీలు ఎవరి పేరు మీద వున్నాయో...ఎక్కడ వున్నాయో తెల్చటంతో పాటు లిక్కర్ స్కామ్ సూత్ర దారులెవ్వరో కనిపెట్టేందుకు సిబిఐ విచారణ కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సిబిఐ లేఖ రాశారు. అంతే కాదు ఎమ్మెల్యే జగన్ రెడ్డి దమ్ము, ధైర్యం వుంటే 24 గంటల్లో సిబిఐ విచారణ కోరుతూ లేఖ రాయాలని సవాల్ విసిరారు.ఇటీవల సోషల్ మీడియా వేదికగా తనకి లిక్కర్ స్కామ్ కి సంబంధం వుందని వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ ఎంపి కేశినేని శివనాథ్ గురవారం తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.తన పై వచ్చిన ఆరోపణలు చేసిన మాజీ ఎంపి కేశినేని ఎంపి నాని ని జగన్ పాలేరు గా అభివర్ణించారు. అంతే కాదు జగన్ తోపాటు కేశినేని నాని పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.మీడియా సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే జగన్ దగ్గర విజయవాడ మాజీ ఎంపి కేశినేని నాని పాలేరుగా పని చేస్తున్నాడు. ఆ పాలేరు చేసే పనులు ఏంటంటే జగన్ ఆలోచనలను అమలు చేయటమన్నారు.అందులో భాగంగానే తన పై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు.హైదరాబాద్ లో తన స్థలం, రాజ్ కసిరెడ్డి స్థలం పక్క పక్కనే వుండేవని, తనకి స్థలంలోకి రాకపోకలు సాగించాలంటే తన స్థలం నుంచే రావాల్సి వుండటంతో ఇద్దరం కలిసి డెవలప్ చేయటానికి ఒక కంపెనీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2020-21 లో నాలుగైదు సార్లు రాజ్ కసిరెడ్డి కలిశాను.. రాజ్ కసిరెడ్డి జగన్ తో సత్సంబంధాలు కలిగి వుండటంతో కంపెనీ ప్రారంభించిన ఆరునెలల్లో తనకి కోట్ల రూపాయలు నష్టం కలుగుతున్నా తృణప్రాయం వదిలేసి వచ్చినట్లు తెలిపారు. ఆ రోజు నుంచి ఈ నాటి వరకు రాజ్ కసి రెడ్డి తో తనకి ఎలాంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. ఇలాంటి ఆరోపణలు చేయటానికి ప్రధాన కారణం...లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మర్చలటానికి జగన్ అండ్ బ్యాచ్ చేస్తున్న కుట్రగా తెల్చి చెప్పారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో జరిగిన రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ లో భాగస్వామ్యులు ఎవరనేది అందరికీ అర్థమవుతున్నపరిస్థితి వుందన్నారు. రిటైర్ట్ ఐ.ఏ.ఎస్ అధికారి సుప్రీం కోర్ట్ లో బెయిల్ నిరాకరణకు గురైన ఆ అధికారి ఆధ్వర్యంలో ఈ లిక్కర్ స్కామ్ జరిగిందనేది వాస్తవమన్నారు. అన్ని దారులు కూడా తాడేపల్లి ప్యాలెస్ లోని నాలుగవ నెంబర్ గది వైపుకే చూపిస్తున్నాయన్నారు. ఈ నాలుగవ నెంబర్ గదిలోకి నలుగురికే అనుమతి వుందన్నారు, ఈ లిక్కర్ స్కామ్ లో వున్నజగన్ దంపతులు ఇద్దరు. సుప్రీం కోర్ట్ లో బెయిల్ రిజెక్ట్ మాజీ అధికారి , లిక్కర్ స్కామ్ నిందితుడు పోలీస్ కస్టడీలో వున్న రాజ్ కసి రెడ్డికే ఎంట్రీ వుందన్నారు.ఈ లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మార్చేందుకు పదిరోజల క్రితం హైదరాబాద్ లో ఐదుగురుతో ఒక సమావేశం జరిగిందని, అందులో ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, గోవిందప్పతో సహా విజయవాడ పాలేరు కూడా ఉన్నట్టు చెప్పారు. అలాగే విజయవాడ ప్రాంతానికే చెందిన మరో వ్యక్తి కూడా వున్నాడని వివరాలు తెలియాల్సివుందన్నారు. వీరంతా కలిసి పబ్లిక్ డొమైన్ లో వున్న నా వివరాలు సేకరించి అసత్య ఆరోపణలు చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలెరు ఎన్నికల ముందే ఈ వివరాలు మీడియా కి చెప్పటం జరిగిందన్నారు. రాజ్ కసిరెడ్డి తో వున్న ఆ లింక్ ను పట్టుకుని కట్టు కథలు అల్లుతున్నారన్నారు. మాజీ ఎంపి కేశినేని నాని జగన్ కి ఐదారు సంవత్సరాల క్రితమే అమ్ముడుపోయి పాలేరుగా మారదన్నారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో కూడా ప్రతి నిత్యం జగన్ రెడ్డి మేసేజ్ లు పంపించి కోవర్ట్ గా పని చేశాడన్నారు. జగన్ హయంలోనే లిక్కర్ స్కామ్, శాండ్ స్కామ్ జరిగిందని, టిడిపి ఎంపి గా వున్న ఈజగన్ పాలేరు అప్పుడు ఎందుకు జగన్ ను నిలదీయ లేదంటూ నిగ్గదీశారు. ఆ రోజు లిక్కర్ స్కామ్ లో డబ్బులు, ఇసుక లో డబ్బులు తీసుకున్నాడు అందుకే జగన్ అన్యాయాలను నిలదీయలేదన్నారు. జగన్ రెడ్డి సాక్షి పేపర్ లో కేశినేని ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అమెరికా), కేశినేని గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ (దుబాయ్) రెండు కంపెనీలు ద్వారా తను డబ్బులు తరలించినట్లు జగన్ తో పాటు ఆయన పాలేరు ఆరోపించారు. ఈ రెండు కంపెనీలు ఎవరి పేరు మీద వున్నాయి...ఎక్కడ వున్నాయో తేల్చాలి..అందుకే తన సిబిఐ ఎంక్వైయిరీ కోరుతూ సిబిఐ కి లేఖ రాసినట్లు తెలిపారు. ఈ రెండు కంపెనీలు పాలేరు కంపెనీలా? జగన్ రెడ్డి కంపెనీలా నిగ్గు తేల్చాలన్నారు. జగన్ రెడ్డి లా సూట్ కేసు కంపెనీలు పెట్టే అలవాటు లేదన్నారు. . కష్టర్జితంతో పైకి ఎదిగానని తన కుటుంబానికి ఐదారు కంపెనీలు వున్నాయన్నారు.అవన్నీ పబ్లిక్ డోమైన్ లో ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే జగన్ రెడ్డి లిక్కర్ స్కామ్ కి , రూ.3,600 కోట్లకి సంబంధం లేదనుకుంటే 24 గంటల్లోపు సిఈ సిబిఐ ఎంక్వైయిరీ కోరాలని సవాల్ విసిరారు. ఈ లిక్కర్ స్కామ్ సొమ్ము జగన్ రెడ్డి దగ్గరికి వెళ్లిందనే అందరికీ తెలిసిన విషయమే. దర్యాప్తు ముమ్మరం చేయటంతో నువ్వు నీ అనుచరులతో కలిసి ఆడే డ్రామాలు కట్టిపెట్టాలన్నారు. నీ అనుచరులు పాలేర్లు ఎంత అరిచి గోల చేసిన లాభం లేదని, తాడేపల్లి ప్యాలెస్ లో నాలుగవ నెంబర్ గదికి డబ్బులు వెళ్లాయన్నారు. తన నిజాయితీ నిరూపించుకునేందుకు సిబిఐ ఎంక్వైయిరీ కోరినట్లు తెలపగ్గా జగన్ రెడ్డి కి దమ్ము ధైర్యం వుంటే నా సవాల్ స్వీకరించాలన్నారు.జగన్ పాలేరు చిరంజీవి పార్టీ పెడితే ఆ పార్టీలోకి వెళ్లాడు. పాలేరు వెధవ వేషాలు చూసి పార్టీ నుంచి తప్పించారు.ఈ పాలేరు చిరంజీవి, పవన్ కళ్యాణ్ డబ్బులు తీసుకన్నారని ఆరోపించాడు. ఆ తర్వాత 2019 నుంచి జగన్ రెడ్డి కి అమ్ముడై పోయాడన్నారు. జగన్ పాలేరు కి లిక్కర్ స్కామ్ గురించి ముందే తెలుసు అన్నారు. తాను కరుడుగట్టిన తెలుగుదేశం పార్టీ అభిమానినని చెప్పటంతో పాటు, నేను పార్టీలు మారలేదు..మారేది లేదు... నా జీవింతాం తెలుగుదేశంలోనే ఉంటా... తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, విజయవాడ పార్లమెంట్ ప్రజల కోసం కష్టపడతా...అభివృద్ధి కోసం, పరిశ్రమల కోసం, ఉద్యోగాల కోసం, యువకుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు , పాఠశాలల్లో విద్యార్ధులకు నాణ్యమైన విద్య అందించే విధంగా, కృషి చేస్తానన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కాదు ...ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు.

# ఆరు కోట్ల ఆంధ్రుల కలలు సాకారమైన వేళ

ఉదయం న్యూస్:

అమరావతికి అడుగడుగునా అడ్డంకులు ఎదురైన అంతిమంగా మాత్రం అడుగు బలంగా పడబోతుంది.మొదటి అడుగుతూనే ప్రపంచం దృష్టిని ఆకర్షించిన అమరావతి తానుపాసులు కళ్ళముందు కనిపించడానికి మరో మూడేళ్లు పట్టవచ్చు. కేవలం పరిపాలన రాజధానిగా కాకుండా అమరావతి డైనమిక్ గా ఉండబోతుంది. ప్రతి తెలుగువాడు మాకు అమరావతి గొప్ప రాజధాని ఉందని గర్వంగా చెప్పుకునేలా ప్రపంచ స్థాయిలో దీనిని నిర్మించాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ప్రపంచంలో టాప్ ఫైవ్ నగరాలలో ఒకటిగా ఈ నగరాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఆంధ్రుల రాజధాని అమరావతి నగరం దేశంలోనే తొలి అత్యాధునిక సాంకేతిక నగరం కాబోతున్నది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అలరారే అరుదైన రాజధానులకు అమరావతి దీటుగా నిలుస్తున్నది. కానీ ఆ రాజధానులు నేటికీ లేని విశిష్టత ఉన్న మహెూజ్వల నగరం ఇది అమరావతి అభివృద్ధి కేవలం రాజధాని నిర్మాణం మాత్రమే కాదు అది ఒక రాష్ట్రం ఆత్మగౌరవానికి ప్రజల భవిష్యత్తుకు నిలకడగా నిలబడి మార్గం గతంలో అభివృద్ధి చేసిన హైదరాబాదు స్థాయిని మించి అమరావతిని తీర్చిదిద్దే శక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఉంది హైదరాబాదు లాంటి అవకాశాలు



గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటుని తీర్చడానికి ఉద్దేశించిన అమరావతి చంద్రబాబు దార్శని కతకు ఒక సజీవ రూపంగా నిలిచిపోతుంది. మన ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ఈ 6మహెూపకారానికి ప్రజలందరూ ఎప్పటికీ రుణపడి వుంటారని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రహ్మణకోట్కూర్ గ్రామం తెలుగు దేశం నాయకుడు మిలటరీ సురేష్ అన్నారు. ప్రపంచంలోని ప్రసిద్ధ తొలి రాజధానిలో అమరావతిని ఒకటిగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంక్షలు ఫలించాలని ఆయన అన్నారు.

## పీఎం జన్మన్ లింటల్ లెవెల్ ఇల్లు బిల్లు చెల్లించాలి

### ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

(అరకులోయ ఉదయం న్యూస్)

అరకలోయ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గెమ్మెల చిన్నబాబు గత్తుం బుజ్జిబాబు సుంకరమెట్ట పంచాయతీ సంగం వలస గ్రామంలో పర్యటన చేస్తూ పీఎం జన్మన్ ఇల్లు నిర్మాణాలను పరిశీలించారు.లబ్ధిదారులు మొదటి దశ బిల్లులతో లింటల్ లెవెల్ వరకు నిర్మాణాలు చేసి లింటల్ లెవెల్ బిల్లు కోసం ఎదురు చూస్తున్నారు.హౌసింగ్ అధికారులు లింటల్ లెవెల్ ఫొటోస్ తీసి నెలలు గడుస్తున్నా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు. గిరిజన ప్రాంతంలో వర్ష కాలం వ్యవసాయ పనులు ప్రారంభం కాకా ముందే ఇల్లు నిర్మాణాలు చేసిన లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించి ఇల్లు నిర్మాణాలు వేగవంతంగ పూర్తి చేయడానికి సహకరించాలి. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం పీఎం- జన్మన్ హౌసింగ్ 2026 సంవత్సరం మొదటి

కళ్ల పూర్తి చేయాలి అని ప్రకటిస్తూ ఇల్లు నిర్మాణాలు పూర్తి చేస్తున్న లబ్ధిదారులకు బిల్లు లు చెల్లించక పోతే ఎలా నిర్మాణాలు పూర్తి అవుతాయి. అల్లూరి జిల్లా వ్యాప్తంగా పీఎం జన్మన్ లబ్ధిదారులు లింటల్ లెవెల్ వరకు నిర్మాణాలు పూర్తి చేసి బిల్లుల కోసం హౌసింగ్ ఆఫీస్ ల

చుట్టూ తిరుగుతున్నారు. బడ్జెట్ లేదని కారణాలు చూపుతూ కాలక్షేపం చేస్తే ప్రభుత్వం అనుకున్న సమయనికి ఇల్లులు పూర్తి అయ్యే పరిస్థితి లేదు. పీఎం

-జన్మన్ ద్వారా ప్రతి పీవీటిజి కుటుంబానికి సొంత ఇంటి కళా నెరవేరుతుంది.అని గొప్పలు చెప్పే

ప్రభుత్వం ఇల్లు నిర్మాణాలు చేసిన లబ్ధిదారులకు ఇల్లు బిల్లులు జాప్యం చేస్తే ఎలా పేద ఆదివాసీలు ఇల్లు నిర్మించుకోగలరు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే పీఎం జన్మన్ లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు టి జోషి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గంలో బుడమేరు పరివాహక ప్రాంతంలో గండ్లు పూడ్చాలని విజ్ఞప్తి.



విజయవాడ-: (ఉదయం న్యూస్)

గౌరవ జలవనరుల శాఖ మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు గారికి విజ్ఞప్తి చేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు గారు.ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, 08.05.2025.బుడమేరు పరివాహక ప్రాంతంలో గత ఏడాది సంభవించిన ఆకస్మిక వరదల వల్ల ఏర్పడిన గండ్లు పూడ్చాలని ఏపీ జలవనరుల శాఖ మంత్రి వర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు గారికి, గౌరవ మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు గారు గురువారం విజ్ఞప్తి చేశారు.ఏపీ రాజధాని అమరావతిలోని సెక్రటేరియట్లో గౌరవ మంత్రి గారు నిమ్మల రామానాయుడు గారిని శాసనసభ్యులు కృష్ణప్రసాదు గారు గురువారం ప్రత్యేకంగా కలిశారు. గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో అకాల వర్షాల ధాటికి బుడమేరు జలప్రళయంతో విపరీతంగా వరదలు సంభవించి మైలవరం నియోజకవర్గంలో ముఖ్యంగా పులివాగు, కోతులవాగు, ఇతరత్రా వాగులకు, ఎన్నో గ్రామాల్లో చెరువులు, వంకలకు చాలా చోట్ల గండ్లు పడ్డాయన్నారు. రానున్న వ్యవసాయ ఖరీఫ్ సీజన్ లోపు యుద్ధ ప్రాతిపదికన మరమత్తు పనులు చేపట్టి గండ్లు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికి 168 వర్కులకు గానూ రూ.4680.75 లక్షలు అవసరం అని పేర్కొన్నారు.ఇప్పటికి రాష్ట్రప్రభుత్వం 41 వర్కులకు గానూ 659.77 లక్షల నిధులు మాత్రమే కేటాయించిందన్నారుఇప్పటికీ మంజూరు చేసిన నిధులు

కాకుండా 127 వర్కులకు గానూ రూ.4020.98 లక్షల నిధులు మంజూరు చేయాలని మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు గారిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి రామానాయుడు గారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# ఇలా చేస్తే తగ్గుతుంది..!



కొన్నిసార్లు.. ఏదో బరువు మోసినట్లు, మెడపై ఒత్తినట్లు.. మెడ నుంచి భుజాల వరకూ నొప్పి వస్తూ ఉంటుంది. ఇలా ఉంటే.. ఏ పని చేసుకోలేరు, చిన్న బరువు ఎత్తినా ఇబ్బందిగా ఉంటుంది. అదే పనిగా కంప్యూటర్ ముందు కూర్చొన్నా, వంటగదిలో గంటల కొద్దీ నిలబడి పనిచేసినా ఈ నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఈ స్టోరీలో చూద్దాం.

కుర్చీలో నిటారుగా కూర్చోవాలి. చేతులను అలాగే ఉంచి, భుజాలతో చెవులను తాకుతున్నట్లుగా చేయాలి. అలా 10-20 సార్లు చేయండి. ఆ తర్వాత నిటారుగా కూర్చొని మెడ వంచి తల భుజానికి ఆనేలా కొన్ని సెకన్లపాటు ఉంచాలి. ఇరువైపులా కొద్దిసేపు ఇలా చేస్తే నొప్పి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

నొప్పి ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటే.. పని పక్కన పెట్టి, కొంచెం సేపు పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఇంకా తగ్గకపోతే.. ఏదైనా క్లాత్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని నొప్పి ఉన్న ప్రాంతంలో అద్ది ఉంచండి. 10-20 నిమిషాలు ఉంచితే నొప్పి దూరమవుతుంది. రోజులో కనీసం 3-4 సార్లు ఇలా చేస్తే నొప్పి కొంత తగ్గుతుంది.

చేతులను ముందుకు చాచి, ఒక్కో చేతిని సవ్య, అపసవ్య దిశల్లో సర్కిల్‌లో తిప్పాలి. ఇలా 5-10 నిమిషాలు చేసినా ఉపశమనం దొరుకుతుంది. %ంష్ట్రశీబశ్రీనవతీ జ్ఝుఱఅ మెడ నుంచి భుజం వరకు నొప్పి ఇబ్బంది పెడుతుంటే.. చేతులను పక్కకీ, ముందుకీ చాచండి.. ఆ తర్వాత కిందకి దించండి. కుర్చీలో మెడను వెనక్కి వాల్చినట్లు కూర్చున్నా మంచిదే.

శరీరం అలసి పోయినా.. ఏదో పొడుస్తున్నట్లుగా ఈ నొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. అదే పనిగా కూర్చొని లేదా నిల్చొని ఉంటున్నామని అనిపిస్తే మధ్య మధ్యలో




నడవడం, కాసేపు చేతులు, మెడ స్ట్రెచింగ్ వంటివి చేస్తే ఈ సమస్య ఉండదు. గోరువెచ్చని నీటిలో కాస్త కళ్లుప్పు వేసుకొని స్నానం చేసినా వాపు కారణంగా వచ్చే నొప్పు తగ్గుతుంది. లేదా వేడినీటి కాపడమైనా సరిపోతుం ది. అయితే నేరుగా చర్మంపై పెట్టకండి. ఏంత చేసిన నొప్పి తగ్గకపోతే.. డాక్టర్‌ను సంప్రదిం చడం మేలు.

# చలికాలంలో వెల్లుల్లి తింటే..



చలికాలంలో డైట్‌లో చేంజెస్ చేయడం చాలా ముఖ్యం. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అందులో భాగంగా వెల్లుల్లి తినడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం.

చలికాలంలో వెల్లుల్లి తింటే చాల సమస్యలు దూరమవుతాయి. వెల్లుల్లిలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలని దూరం చేసే ఎన్నో లక్షణాలు ఉన్నాయి. వెల్లుల్లిలో ఉండే కొన్ని పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. దీంతో చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.



వెల్లుల్లిలోని పోషకాలు.. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు సాయపడతాయి. అల్లిసిన్ అనే సమ్మేళనం కూడా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్స్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి ఇమ్యూనిటీని పెంచుతాయి.


జలుబు, ఫ్లూ.. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలతో చిన్నపిల్లలే కాకుండా పెద్దలు కూడా బాధపడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్‌గా వెల్లుల్లిని తినాలి. వెల్లుల్లిని పచ్చళ్ళు, కూరల్లో కలపి తింటే ఇమ్యూనిటీ పెరిగి జలుబు దూరమవుతుంది.

శరీర ఉష్ణోగ్రత పెరగడం.. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉన్నాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతని పెంచి చలిని తగ్గిస్తుంది. వెల్లులి తీసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకి వెచ్చదనాన్ని అందించి జలుబు నుండి ఉపశమనం అందుతుంది.

గుండె ఆరోగ్యం.. చలికాలంలో వెల్లుల్లి రసం తీసుకుంటే వ్యాధులని తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు, ఇతర సమస్యలు దూరమవుతాయి.

ఇమ్యూనిటీ.. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెరుగుతుంది. కాబట్టి, చలికాలంలో వెల్లుల్లి తినడం మంచిది. జీర్ణరసాలు, ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించ డంలో సాయపడుతుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాల ను గ్రహించడాన్ని సులభతరం చేస్తుంది. దీంతో ఆహారం నుండి అవసరమైన పోషకాలు శరీరానికి అందుతాయి.

# ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి



మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి..



మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.



మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శు భ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# ముఖం మెరుస్తుందట..



ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.

బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.



మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది. రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.



పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.



# ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ఫ్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బెర్రీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.





ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.



వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.



ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

# జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు..!

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాబ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, ఆశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.



ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.



ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దుర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వ్యూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.



వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.

కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.



షుగర్ ఫుడ్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.



కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.




# పెట్టుబడిదారులకు అలర్ట్

దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చేసింది. కానీ ఈసారి ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమయ్యే వారంలో కొన్ని ఐపీఓలు మాత్రమే మార్కెట్‌లోకి రాబోతున్నాయి. ఈ క్రమంలో రెండు కొత్త పబ్లిక్ ఇష్యూలు రానుండగా, వాటిలో ఏవీ కూడా మెయిన్‌బోర్డ్ సెగ్మెంట్ నుంచి లేవు. గత వారం ప్రారంభించిన మూడు ఐపీఓలలో ఈ వారంలో కూడా పెట్టుబడులు చేయవచ్చు. ఇక కొత్తగా లిస్టయిన కంపెనీల విషయానికొస్తే.. కొత్త వారంలో 5 కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి.

**న్యూక్లియస్ ఆఫీస్ సొల్యూషన్స్ ఐపీఓ :** రూ. 31.70 కోట్ల ఈ ఇష్యూ ఫిబ్రవరి 24న ప్రారంభమై, ఫిబ్రవరి 27న ముగుస్తుంది. దీని షేర్లు మార్చి 4న %దీూజు ాపీజు%లో లిస్ట్ కావచ్చు. ఒక్కో షేరుకు రూ. 234 నిర్ణయించగా, లాట్ పరిమాణం 600గా ఉంది. శ్రీనాథ్ పేపర్ ఐపీఓ ఫిబ్రవరి 25న సబ్‌స్క్రిప్షన్ కోసం మొదలవుతుంది. ఇది ఫిబ్రవరి 28న ముగుస్తుంది. ఇది 53.10 లక్షల షేర్లను జారీ చేయనుంది.

# కేవలం రూ.699కే మొబైల్

ముఖేష్ అంబానీ దగ్గర చౌకైన రీఛార్జ్ ప్లాన్‌లు మాత్రమే కాకుండా, సరసమైన ఫోన్‌లు కూడా మీ కోసం అందుబాటులో ఉన్నాయి. రిలయన్స్ జియో నుండి కేవలం 699 రూపాయల ధర ఉన్న చౌకైన ఫోన్ గురించి తెలుసుకుందాం. ఈ ఫోన్ పేరు JioBharat K1 Karbonn 4+. మీరు ఈ ఫోన్‌ను బ్లాక్ అండ్ గ్రే, బ్లాక్ అండ్ రెడ్ అనే రెండు వేర్వేరు రంగులలో కొనుగోలు చేయవచ్చు. కానీ రూ. 699 కి మీరు ఈ ఫోన్ బ్లాక్ అండ్ గ్రే వేరియంట్‌ను మాత్రమే పొందుతారు. ఈ ధరకు మీరు ఈ ఫోన్‌ను ముఖేష్ అంబానీ జియోమార్ట్ సైట్‌లో అలాగే ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్‌లో పొందుతారు.

**జియోభారత్ కే1 కార్బన్ 4జి ఫీచర్లు..**

ఈ ఫోన్‌లో 0.5 GB RAM, 128GB ఇంటర్నల్ స్టోరేజ్ ఉన్న ఈ ఫోన్ లభిస్తుంది. SD కార్డ్ సహాయంతో ఇంటర్నల్ స్టోరేజీ పెంచుకోవచ్చు. ఈ ఫోన్ ఒకే నానో సిమ్‌ను




ఉపయోగించవచ్చు. కానీ ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ ఫోన్‌లో జియో సిమ్ మాత్రమే పనిచేస్తుంది. ఎందుకంటే ఈ ఫోన్ ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా అకా VI లేదా BSNL సిమ్ కార్డులకు మద్దతు ఇవ్వదు. 1.77 అంగుళాల స్క్రీన్ సైజుతో వచ్చే ఈ ఫీచర్ ఫోన్ 720 పిక్సెల్స్ స్క్రీన్ రిజల్యూషన్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ నుండి ఫోటోలు తీయడానికి, ఫోన్ వెనుక భాగంలో డిజిటల్ కెమెరా అందించింది.

# లోన్ తీసుకునేవారికి గుడ్‌న్యూస్

**ముంబై (జనంసాక్షి) :** బ్యాంకుల్లో పర్సనల్ లోన్, హోమ్ లోన్, వెహికల్ లోన్ అంటూ వివిధ అవసరాల కోసం రుణాలు తీసుకుంటుంటారు. అలాంటి వారందరికీ ఇటీవలే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అదిరే శుభవార్త అందించింది. దాదాపు 5 సంవత్సరాల తర్వాత వడ్డీ రేట్లను తగ్గించింది. దీంతో లోన్ ఈఎంఐ భారం తగ్గిందని చెప్పవచ్చు. ఇప్పుడు మరో శుభవార్త తీసుకొచ్చింది రిజర్వ్ బ్యాంక్. లోన్ తీసుకునే వారిపై అదనపు భారం పడకుండా కీలక నిర్ణయం తీసుకుంది. రుణాలు టెన్యూర్‌కి ముందే చెల్లిస్తే విధించే ఛార్జీలకు చెక్ పెట్టింది. ఎలాంటి ఛార్జీలు విధించొద్దని కీలక ప్రతిపాదన చేసింది. బ్యాంకులు రుణాల ముందస్తు చెల్లింపులపై ప్రీ పేమెంట్ పెనాల్టీ లేదా ఫోర్స్ క్లోజర్ పేరుతో ఛార్జీలు వసూలు చేస్తుంటాయి. ఈ ఛార్జీల విధానాన్ని తొలగించే దిశగా రిజర్వ్ బ్యాంక్ ముఖ్య ప్రతిపాదన చేసింది. వ్యక్తులు,




ఎంఎస్ఎంఈలు తీసుకునే ఫ్లోటింగ్ వడ్డీ రేటు రుణాలు, వ్యాపార అవసరాలకు తీసుకునే రుణాలపై ముందస్తు చెల్లింపులు చేస్తే ఎలాంటి ఛార్జీలు ఉండకూడదని ప్రతిపాదనలు చేసింది. ఈ ప్రతిపాదనలు అమలులోకి వచ్చినట్లయితే హోమ్ లోన్, పర్సనల్ లోన్, కారు లోన్లు తీసుకునే వారు వేగంగా లోన్ చెల్లించే అవకాశం లభించడంతో పాటు అదనపు ఛార్జీల నుంచి ఉపశమనం లభించనుంది.

# షేర్ మార్కెట్లో అల్లకల్లోలం..




స్టాక్ మార్కెట్ ప్రస్తుతం చెడు దశలో ఉంది. దీనికి తోడు నిరంతరం ఒత్తిడిలో కొనసాగుతుంది. అయితే పెట్టుబడిదారుల పోర్ట్‌ఫోలియోల వాల్యూ మాత్రం తగ్గుతోంది. గత సంవత్సరం చివరి నెలల నుండి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ అండ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ క్షీణతను ఎదుర్కొంటున్నాయి. మెల్లిమెల్లిగా పరిస్థితి మెరుగుపడటానికి బదులుగా మరింత దిగజారుతోంది. గత 5 నెలల్లో సెన్సెక్స్ 10,000 పాయింట్లకు పైగా లాభాలను కోల్పోయింది. నిఫ్టీ దాదాపు 4000 పాయింట్లు కోల్పోయింది. గత వారం చివరి ట్రేడింగ్ రోజు అంటే శుక్రవారం మార్కెట్ నష్టాలతో ముగిసింది. ఈ కాలంలో నిఫ్టీ 22800 ముఖ్యమైన స్థాయి కంటే దిగువకు పడిపోయింది, ఇది పెట్టుబడిదారులలో ఆందోళనలను పెంచింది. నిజానికి, నిఫ్టీ ఈ స్థాయి కంటే దిగువకు పడిపోతే క్షీణత మరింత విస్తరించవచ్చని ఇప్పటికే భయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో సోమవారం షేర్ మార్కెట్ బాగా పనిచేస్తుందనే ఆశ చాలా తక్కువ. ఇది కాకుండా, అమెరికన్ షేర్ మార్కెట్ కూడా శుక్రవారం క్షీణతను నమోదు చేసింది. ఈ వార్త సోమవారం భారత మార్కెట్‌ను ఒత్తిడిలో ఉంచే అవకాశం ఉంది.

# పీఎం సెక్రటరీగా శక్తికాంత దాస్



రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్‌కు కీలక పదవివరించింది. ప్రధాని నరేంద్ర మోదీ రెండో ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమి తుల య్యారు. రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్‌కు కీలక పదవివరించింది. ప్రధాని నరేంద్ర మోదీ రెండో ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ప్రస్తుతం గుజరాత్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ పీకే మిశ్రా ప్రిన్సిపల్ సెక్రటరీగా కొనసాగుతున్నారు. తమిళనాడుకు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అయిన దాస్ నియామకానికి ప్రధాని అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రధానమంత్రి పదవికాలం ముగిసే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. 42 ఏండ్లుగా సివిల్ సర్వెంట్‌గా విధులు నిర్వహించిన ఆయన..25వ ఆర్బీఐ గవర్నర్‌గా విధులు నిర్వహించారు కూడా.

# 30 నిమిషాల్లో మొబైల్ డెలివరీ

మొబైల్, స్మార్ట్‌గాడ్జెట్ ఉత్పత్తుల విక్రయాల్లో అగ్రగామి సంస్థ సంగీత మొబైల్స్ తన పంతాను మార్చుకుంటున్నది. ఈ-కామర్స్ సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి వినూత్న




సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. మొబైల్, స్మార్ట్‌గాడ్జెట్ ఉత్పత్తుల విక్రయాల్లో అగ్రగామి సంస్థ సంగీత మొబైల్స్ తన పంతాను మార్చుకుంటున్నది. ఈ-కామర్స్ సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి వినూత్న సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. మొబైల్‌ను బుకింగ్ చేసుకున్న 30 నిమిషాల్లోనే ఇంటికి డెలివరీ చేసే విధంగా ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతానికి ఈ వినూత్న సేవలు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదే శ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అందుబాటు లోకి తీసుకువచ్చినట్లు సంగీత మొబైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుభాష్ చంద్ర తెలిపారు. ఈ మొబైల్ డెలివరీ సేవలను త్వరలో ముంబై, నోయిడాలో అందిస్తున్నట్లు, తర్వాతి క్రమంలో దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు చెప్పారు. మెట్రో నగరాలతోపాటు చిన్న స్థాయి పట్టణాల్లో కూడా బుకింగ్ చేసుకున్నవారికి డెలివరి చేయనున్నట్లు తెలిపారు. స్టోర్లలో లభించనున్న అన్ని ఆఫర్లు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి కూడా వర్తించనున్నాయన్నారు. మరోవైపు, బెంగళూరు లో ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను సైతం త్వరలో ప్రారంభిస్తు న్నట్లు ప్రకటించారు. ఈ స్టోర్‌లో కృత్రిమ మేధ స్సు టెక్నాలజీతో రూపొందించిన అన్ని రకాల ఎలక్ట్రానిక్ పరికరాలు లభించనున్నాయన్నారు.

# ష్నైడర్ మరో ప్లాంట్

ఎనర్జీ మేనెజ్‌మెంట్ అండ్ ఆటోమేషన్ దిగ్గజం ష్నైడర్ ఎలక్ట్రిక్..భారత్‌లో తన వ్యాపారాన్ని మరింత విస్తరించబోతున్న ట్లు ప్రకటించింది. ఎనర్జీ మేనెజ్‌మెంట్ అండ్ ఆటోమేషన్ దిగ్గజం ష్నైడర్ ఎలక్ట్రిక్.. భారత్‌లో తన వ్యాపారాన్ని విస్తరించబో తున్నట్లు ప్రకటించింది. ఢిల్లీలో ప్రారంభ మైన ఎలక్రామా 2025 సదస్సులో ష్నైడర్ ఎలక్ట్రిక్ సీఈవో ఒలివర్ బ్లూమ్ మాట్లా డుతూ..భారత్‌లో పెట్టుబడుల పరంపర కొనసాగుతున్నదని, భవిష్యత్తు లో మరో మూడు ప్లాంట్లను నెలకొల్ప బోతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సంస్థకు దేశీయంగా 31 యూనిట్లు ఉండగా, కొత్తగా హైదరాబాద్ తోపాటు కోల్‌కతా, అహ్మద్‌నగర్‌లలో కొతత ప్లాంట్లను ఏర్పాటు చేయబోతు న్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం భారత్.. డిజిటలైజేషన్, సైస్టెనబిలిటీ, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిన ట్లు చెప్పారు. వచ్చే 25 ఏండ్లలో వాతావరణ కాలుష్యా న్ని 75 శాతం తగ్గించడానికి టెక్నాలజీ పరంగా కీలక చర్యలు తీసుకుం టున్నట్లు, ముఖ్యంగా డిజిటల్ గ్రిడ్లను ఏర్పాటు చేయడం, ఐవోటీ ఆధారిత విద్యుత్ సరఫరాను చేయడం ద్వారా ఇది సాధ్యమవుతున్నదన్నారు. వచ్చే ఏడాది కొత్తగా 12 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి రూ.3,200 కోట్ల పెట్టుబడి పెట్టబోతున్న ట్లు గతంలోనే ప్రకటించింది.

# జియోటెలీతో థామ్సన్ క్యూలెడ్ టీవీ ధర రూ.18,999




ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ థామ్సన్..దేశీయ మార్కెట్లోకి తొలిసారిగా జియోటెలీ ఆపరేటింగ్ సిస్టమ్‌తో నడిచే 43 అంగుళాల క్యూలెడ్ టీవీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ థామ్సన్..దేశీయ మార్కెట్లోకి తొలిసారిగా జియోటెలీ ఆపరేటింగ్ సిస్టమ్‌తో నడిచే 43 అంగుళాల క్యూలెడ్ టీవీని అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.18,999 ప్రారంభ ధరతో ఫ్లిప్‌కార్ట్‌లో ఈ టీవీ లభించనున్నదని పేర్కొంది. జియోటెలీ ఓఎస్ ఆధారిత టీవీలను విడుదల చేయడానికి జియోతో వ్యూవహాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకు న్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ థామ్స న్ క్యూలెడ్ టీవీతోపాటు జియోహాట్‌స్టార్‌ను మూడు నెలలపాటు, జియోసావన్ మూడు నెల లు, జియోగేమ్స్ నెలపాటు ఉచితంగా అందిస్తు న్నది. అలాగే రూ.499 విలువైన స్విగ్గీ ఫుడ్ ఆర్డర్‌పై రూ.150 తగ్గింపు కల్పిస్తున్నది.

# కుమార్తెకు ఘనంగా పెళ్లిచేసి.. అత్తారింటికి హెలికాప్టర్‌లో పంపిన తండ్రి

పెళ్లి ప్రతి ఒక్కరి జీవితంలో మధురమైన ఘట్టం. జీవితాంతం గుర్తుండిపోయే అపురూప కార్యం. తమ వివాహ వేడుకను అంగరంగ వైభవంగా చేసుకోడానికి ఇష్టపడతారు. ఎంత ఖర్చుకైనా వెనకాడరు. తమ తాహతకు మించి అప్పుచేసైనా పెళ్లి చేసుకుంటారు. ఇక సంపన్న కుటుంబాల్లో పెళ్లిళ్ల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. వాటి గురించి ఊరువాడా చెప్పుకునేలా జరుగుతుంది. ఆ చుట్టు పక్కల ఎవరూ చేయనంత ఘనంగా చేస్తారు. దీని గురించి మీడియాలోనూ తెగ ప్రచారం జరుగుతుంది.

పెళ్లి ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టం. పెద్దలు పెళ్లంటే నూరేళ్ల పంట అన్నారు. అందుకే ఈ వేడుకను కలకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని చాలా మంది భావిస్తుంటారు. ఈ క్రమంలో ఓ తండ్రి తన కుమార్తె వివాహాన్ని కూడా అంగరంగ వైభవంగా జరిపించి.. ఆమెను అత్తారింటికి హెలికాప్టర్‌లో సాగనంపాడు. ఈ ఘటన రాజస్థాన్‌లోని ఝులావార్ జిల్లాలో చోటుచేసుకుంది. ఝూలావార్ జిల్లాలోని అరిహంత్ నగర్‌కు చెందిన సీతార్మాం చౌధరి అనే వ్యాపారవేత్త తన కుమార్తె చాందినీకి.. జైపూర్‌కు చెందిన రామ్ అనే యువకుడితో వివాహం జరిపించారు.

ఫిబ్రవరి 20న గురువారం స్థానికంగా ఓ ప్రయివేటు రిసార్టులో ఈ పెళ్లి అత్యంత ఘనంగా జరిగింది. వివాహం అనంతరం తన కుమార్తెను అత్తవారింటికి పంపడానికి ఓ హెలికాప్టరును అద్దెకు తీసుకున్నాడు. లోహవిహంగంలో వధువును సాగనంపుతున్న దృశ్యాలను చూసేందుకు స్థానికులు పెద్దసంఖ్యలో గుమికూడారు. హెలిప్యాడ్ వద్దే అప్పగింతల కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారామ్ కుటుంబసభ్యులు అప్పగింతల పాటను పాడి.. వధూవరులను హెలికాప్టర్ ఎక్కించారు. అయితే,, ముందుగానే హెలికాప్టరు ల్యాండింగుకు పోలీసులు, అగ్నిమాపక అధికారుల నుంచి సీతారామ్ అనుమతి తీసుకున్నారు. అప్పగింతల కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేయడానికి నెల రోజులుగా ప్లాన్ చేసినట్లు సీతారాం చౌధరి తెలిపారు. ఇది పెద్దలు కుదిర్చినే వివాహమని ఆయన వివరించారు. ఇదిలా ఉండగా, గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. ఏపీలో కూడా ఓ తండ్రి తన కూతురి పెళ్లిని ఇలాగే గ్రాండ్‌గా జరిపించి, హెలికాప్టర్‌లో ఆమెను అత్తారింటికి పంపించారు. నెల్లూరుకు చెందిన రాజకీయ నేత, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ తన కుమార్తె ఉషశ్రీకి విజయవాడకు చెందిన యువకుడితో పెళ్లిచేసి హెలికాప్టర్‌లో సాగనంపారు. దాదాపు రెండేళ్ల కిందట జరిగిన ఈ వివాహం గురించి తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరిగింది. అయితే, ఉత్తర్‌ప్రదేశ్ రూడ్కీలోని చావ్‌మండీకి చెందిన సంజయ్ కుమార్ అనే వ్యక్తి తన కుమారుడికి పెళ్లి చేసి.. కోడలిని హెలికాప్టర్‌లో ఇంటికి తీసుకొచ్చాడు.



వివాహం అనంతరం తన కుమార్తెను అత్త వారింటికి పంపడానికి ఓ హెలికాప్టరును అద్దెకు తీసుకున్నాడు. లోహవిహంగంలో వధువును సాగనంపు తున్న దృశ్యాలను చూసేందుకు స్థానికులు పెద్దసంఖ్యలో గుమి కూడారు. హెలిప్యాడ్ వద్దే అప్పగింతల కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సీతారామ్ కుటుంబ సభ్యులు అప్పగింతల పాటను పాడి.. వధూవరులను హెలికాప్టర్ ఎక్కించారు.

## ఆసియాలో భారత్ అతిపెద్ద ఉగ్రవాద మూలంగా
# యూరోపియన్ సర్వే ప్రకటించిందా?




ఆసియా ఖండంలోనే భారత్ అతిపెద్ద ఉగ్రవాద మూలంగా మారిందని యూరోపియన్ సర్వే ఒకటి ప్రకటించినట్లు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ వైరల్ అవుతోంది? మరి ఇందులో నిజమెంత? అలాంటి సర్వే ఏదైనా నిర్వహించారా? అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

రాజకీయ లేదా ఇతర లక్ష్యాలను సాధించేందుకు అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, హింసకు పాల్పడడాన్ని ఉగ్రవాదంగా చెప్తారు. బాంబులు, పేలుడు పదార్థాలతో దాడులు, విమానాల హైజాక్, అపహరణలు, హత్యల వంటివి వంటివి చేయడం ద్వారా ఉగ్రవాదులు తమలోని క్రూరత్వాన్ని బయటపెడుతుంటారు. మన భారత దేశంపై పలు శత్రు దేశాలు ఉగ్ర దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. వాటిని భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతోంది. కానీ, కొందరు సోషల్ మీడియా యూజర్లు ఆసియాలోనే ఉగ్రవాదానికి అతిపెద్ద మూలంగా భారత్ మారినట్లు యూరోపియన్ రీసెర్చ్ సర్వే ఒకటి ప్రకటించినట్లు వైరల్ చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రాన్ని జోడించి పోస్టులు చేస్తున్నారు. మరి ఇందులో నిజమెంత? నిజంగానే యూరోపియన్ రీసెర్చ్ సర్వే ప్రకటించిందా?

ఈ వాదన పూర్తిగా అబద్ధం. అలాంటి ఏ నివేదికలు ఆన్‌లైన్‌లో లభించలేదు. యూరోపియన్ పరిశోధన నివేదిక ద్వారా ఆసియాలోనే ఉగ్రవాదానికి అతిపెద్ద మూలంగా భారత్ ప్రకటించబడింది అనే పదాలను ఉపయోగించి మేము శోధించినప్పుడు ఎలాంటి అధ్యయనాలు కనిపించలేదు. కావాలనే ఇలాంటి తప్పుడు వాదనలను కొందరు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఇది పూర్తిగా అబద్ధం. ఆన్‌లైన్‌లో సర్చ్ చేయగా 2024లో ప్రచురించిన గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ కనిపించింది. దీనిని ప్రముఖ అంతర్జాతీయ థింక్ ట్యాంక్ టీమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ గత పద కొండు సంవత్సరాలుగా ప్రతి ఏడాది ప్రచురిస్తూ వస్తోంది. గ్లోబల్ టెర్రరిజం ట్రెండ్‌లపై సమగ్రమైన వనరులు, సంఘటనలు, మరణాలు, బందీల సంఖ్యతో పాటు ఉగ్రవాద సంస్థల సంఖ్యను లెక్కించేందుకు బహుళ అంశాలను పరిగణనలోకి తీసుకుంటోంది. ఉగ్రవాద సమగ్ర చిత్రాన్ని ప్రచురిస్తుంది. 2023 సంవత్సరంలో ఉగ్రవాదం కారణంగా 22 శాతం మరణాలు పెరిగి 8,352కి చేరినట్లు తెలిపింది.

గ్లోబల్ టెర్రరిజం సూచీ 11వ ఎడిషన్ పరిశీలిస్తే ఉగ్రవాదం కొన్ని దేశాలకే పరిమితం అయిందని అర్థమవుతుంది. ఉగ్రవాదం కారణంగా మరణాలు నమోదైన దేశాల సంఖ్య 41కి తగ్గిపోయింది. బుర్కినా ఫాసో దేశం అనేది ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్ కాకుండా గ్లోబల్ టెర్రరిజం సూచీలో అగ్రస్థానంలో నిలవడం ఇదే మొదటిసారి. ఎకనామిక్స్ అండ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ రూపొందించిన ఈ నివేదిక ప్రకారం బుర్కినా ఫాసోలో మొత్తం 258 ఘటనలు జరగగా దాదాపు 2,000 మంది మరణించారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో జరిగిన ఉగ్రవాద మరణాల్లో దాదాపు 25 శాతం. 2014 నుంచి బుర్కినా ఫాసోలో ఉగ్రవాద ప్రభావం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. దాని పొరుగు దేశాలు మాలి, నైజర్‌లో సైతం ఉగ్రవాదం భారీగా పెరిగింది. 2023లో బుర్కినా ఫాసోలో ఉగ్రదాడుల కారణంగా మరణాలు 68 శాతం మేర పెరిగాయి.

స్టాటిస్టా ప్రకారం.. 2022లో గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ అగ్రస్థానంలో ఉంది. ఇటీవలి సంవత్సరాల్లో ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో, ముఖ్యంగా బుర్కినా ఫాసో, మాలి, సోమాలియా వంటి ఆఫ్రికన్ దేశాల్లో ఉగ్రవాద చర్యలు పెరిగాయి. ఇండియా టీవీ న్యూస్ ప్రకారం.. గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ 2024 రిపోర్ట్ ప్రకారం భారత దేశం 14వ స్థానంలో నిలిచింది. గత ఏడాదితో పోల్చితే ఒక స్థానం కిందకు వచ్చింది. ఉగ్రవాద మరణాలు తగ్గిన మొదటి పది దేశాల్లో భారత్ ఒకటి కావడం గమనార్హం.

మన పొరుగు దేశం బంగ్లాదేశ్ 32వ స్థానంలో ఉంది. చైనా 73వ స్థానంలో నిలిచింది. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో ఉగ్రవాదం తగ్గడంలో గణనీయమైన మెరుగుదల కనిపించినట్లు నివేదిక తెలిపింది. అయితే ఈ కథనాలను ధ్రువీకరించే ఆధారాలు లేవని ఫ్యాక్ట్ చెకింగ్ సంస్థ సోషల్ మీడియా ఎక్స్‌లో ప్రచురించింది. ఈ కథనాలు ప్రముఖంగా పాకిస్థాన్‌కు సంబంధించిన అకౌంట్లలో షేర్ అవుతున్నాయని, భారత దేశం ఇటీవల ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో పాకిస్థాన్‌ను దుయ్యబడుతూ పాకిస్థాన్ ప్రభుత్వం 20 కంటే ఎక్కువ ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇస్తూ ఉగ్రవాదానికి కేంద్రంగా నిలిచిందనీ ప్రకటించిన క్రమంలో ఈ పోస్టులు వెలుస్తున్నట్లు తెలుస్తోంది.

**కాబట్టి యూరోపియన్ రీసెర్చ్ అధ్యయనం భారతదేశాన్ని ఆసియాలో ఉగ్రవాదానికి అతిపెద్ద మూలంగా ప్రకటించిం దనే వాదన అబద్ధం.**



# లంచం ఇచ్చాకే నీళ్లు, ఫుడ్.

భారత సంతతికి చెరిన బిలియనీర్ కుమార్తె గతేడాది ఉగాండాలో అరెస్టయ్యారు. తమ వద్ద పనిచేసే రాజస్థాన్‌కు చెందిన ముకేశ్ మేనరియాను కిడ్నాప్ చేశారనేది ప్రధాన ఆరోపణ. ఓస్వాల్ కుటుంబానికి చెందిన ప్రైవేటు జెట్‌కు క్యాబిన్ సిబ్బందిగా పనిచేసిన అతడు.. తర్వాత వివిధ ప్రాంతాల్లోని వారి ఆస్తులు, వ్యాపార బాధ్యతలను అప్పగించారు. కానీ, ఆ కుటుంబంతో అతడికి చెడింది. దీంతో ముకేశ్‌ను కిడ్నాప్ చేసి, చంపేందుకు ప్రయత్నించినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలతోనే వసుంధరను అరెస్ట్ చేశారు.

ఉగాండాలో హత్య, కిడ్నాప్ ఆరోపణలతో నిర్బంధానికి గురై విడుదలైన భారత సంతతికి చెందిన బిలియనీర్ పంకజ్ ఓస్వాల్ కుమార్తె వసుంధర ఓస్వాల్ జైలు అనుభవం గురించి వెల్లడించారు. ఆ భయానక అనుభవాన్ని గుర్తుచేసుకున్న వసుంధర.. అత్యంత దుర్భరమైన పరిస్థితిని ఎదుర్కొన్నట్టు పేర్కొంది. ఎలాంటి వారెంట్ లెకుండా నిర్బంధించారని వాపోయిన ఆమె.. ఒకానొక దశలో వాష్‌రూమ్ కూడా వెళ్లడానికి అనుమతించలేదని తెలిపారు. బలవంతంగా తనను ఓ పోలీస్ అధికారి లాక్కెళ్లి వ్యానులోకి పడేశాడని వసుంధర వాపోయారు.

తమ ఇంటిలో పనిచేసే ముకేశ్ అనే వ్యక్తి అదృశ్యమవ్వడంతో గతేడాది అక్టోబరు 1న ఉగాండా పోలీసులు వసుంధర ఓస్వాల్‌ను కిడ్నాప్, హత్య ఆరోపణల కింద అరెస్ట్ చేశారు. అదృశ్యమైన వ్యక్తి టాంజానియాలో కనిపించినా..న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసినా.... తనను విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేశారని వసుంధర పేర్కొన్నారు.

"అక్టోబరు 1న ఎలాంటి వారెంట్ లేకుండా పోలీసులు మా ఇంట్లోకి ప్రవేశించారు.. ప్రశ్నిస్తే ఇది ఐరోపా కాదు.. ఉగాండా అని సమాధానం ఇచ్చారు. ఇంటర్‌పోల్ అధికారిని కలవాలంటూ బలవంతంగా ఓ పోలీసు అధికారి లాక్కెళ్లి వ్యాన్‌లో వేశాడు... పాస్‌పోర్టు తీసుకున్నారు. పోలీస్ బాండ్ కోసం 30 వేల డాలర్లు కట్టాలని చెప్పారు.. ఆ మొత్తాన్ని చెల్లించినా నాకు ఎలాంటి బాండ్ ఇవ్వలేదు.. మూడు రోజులు నిర్బంధం అనంతరం నకసోంగోలా జైలుకు తరలించారు. రెండు వారాలకుపైగా అక్కడ నరకం చూపించారు.. నా ప్రాథమిక హక్కులకు తీవ్రంగా భంగం కలిగించారు.. నీళ్లు, భోజనం ఇవ్వలేదు. స్నానం చేయనివ్వలేదు. కనీసం నన్ను వాష్‌రూమ్‌కు కూడా వెళ్లనివ్వలేదు.. లంచం ఇచ్చాకే ఆహారం, నీరు ఇచ్చేవారు." అని వసుంధర తెలిపారు. తనపై నమోదు చేసిన కేసును డిసెంబరు 21న కోర్టు కొట్టివేసిందని వసుంధర తెలిపారు. ఉగాండాలో తమ కుటుంబానికి చెందిన వ్యాపార సంస్థల కార్యకలాపాల పరిశీలించేందుకు వెళ్లిన వసుంధరను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అప్పట్లో ఆమె సోదరి రిధి ఓస్వాల్ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్ట్ వైరల్ అయ్యింది. కిడ్నాప్, హత్య అభియోగాల పేరుతో తమ సోదరిని అక్రమంగా నిర్బంధించారని, అత్యంత దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని రిధి ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పులతో నిండిపోయిన ఒక గదిలో 90 గంటల పాటు బలవంతంగా ఉంచారని, ఐదురోజుల పాటు స్నానానికి, దుస్తులు మార్చుకోవడానికి కూడా అనుమతించలేదని ఇన్‌స్టాగ్రామ్ పోస్టు చేశారు. గతంలో ఓస్వాల్ కుటుంబం వద్ద పనిచేసిన రాజస్థాన్‌కు చెందిన ముకేశ్ మేనరియా అనే మాజీ ఉద్యోగి కారణంగానే ఆమెకు ఈ పరిస్థితి దాపురించింది



# గుడ్ న్యూస్ చెప్పిన వరుణ్ లావణ్య

మెగా ఇంట్లో మళ్లీ ఆనందం వెల్లివిరేసే సమయం ఆసన్నమైంది. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతోన్నారు. లావణ్య త్రిపాఠి, వరుణ్ తాజాగా గుడ్ న్యూస్‌ను షేర్ చేశారు. వీరిద్దరికీ రెండేళ్ల క్రితం పెళ్లి అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఎవరి ప్రాజెక్టులతో వారు బిజీగా ఉన్నారు. మరి లావణ్య ఇలా గుడ్ న్యూస్ ప్రకటించడంతో అభిమానులు సంతోషంలో మునిగి తేలుతున్నారు. మెగా ఫ్యామిలీ నుంచి కూడా విషెస్ వెల్లువెత్తుతున్నాయి.

మెగా ఫ్యామిలీలో మళ్లీ ఆనందం వెల్లువెత్తబోతోంది. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతోన్నారు. లావణ్య త్రిపాఠి, వరుణ్ తేజ్ తాజాగా ఓ గుడ్ న్యూస్ చేశారు. ఇక తాను ప్రెగ్నెంట్ అంటూ లావణ్య త్రిపాఠి షేర్ చేసిన పోస్టుకి సెలెబ్రిటీలు స్పందిస్తున్నారు. అల్లు స్నేహా రెడ్డి, రీతా వర్మ, బెల్లంకొండ శ్రీనివాస్, రకుల్ ప్రీత్ ఇలా అందరూ కంగ్రాట్స్ చెబుతున్నారు. లావణ్య, వరుణ్ తేజ్‌లకు 2023లో వివాహం జరిగిన సంగతి తెలిసిందే.

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఈ విషయం మీద వార్తలు వస్తూనే ఉన్నాయి. గుడ్ న్యూస్ చెప్పబోతోన్న లావణ్య త్రిపాఠి, తండ్రి కాబోతోన్న వరుణ్ తేజ్ అంటూ వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇక ఇప్పుడు ఈ జంట ఇలా ఈ గుడ్ న్యూస్‌ను అధికారికంగా ప్రకటించేసింది. ఇక మెగా ఫ్యామిలీలోకి మరో బిడ్డ రాబోతోంది. నాగబాబు తాత కాబోతోన్నాడు. ఈ గుడ్ న్యూస్ మీద టాలీవుడ్ సెలెబ్రిటీలంతా రియాక్ట్ అవుతున్నారు. సమంత, సుధీర్ బాబు, సుశాంత్, డింపుల్ హయతి వంటి వారంతా కూడా రియాక్ట్ అవుతున్నారు. అంతా కంగ్రాట్స్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇక మెగా ఫ్యామిలీ ఇంట్లో మళ్లీ కేరింతలు వినిపించే సమయం అతి దగ్గర్లో ఉంది. క్లీంకారతో ఆడుకునేందుకు ఓ చిట్టి తమ్ముడో, చెల్లో రాబోతోందన్న మాట.

వరుణ్ తేజ్ పెళ్లి తరువాత చేసిన సినిమా వర్కౌట్ కాలేదు. మట్కా వచ్చి దారుణంగా దెబ్బ తిన్నాడు. రూట్స్ అంటూ మాట్లాడి బన్నీ ఫ్యాన్స్ చేతిలో బుక్కయ్యాడు. వరుణ్ తేజ్ ఇప్పుడు ఓ హిట్టు కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అసలు వరుణ్ తేజ్ ఖాతాలో హిట్టు పడి చాలా కాలమే అవుతోంది. ఇక లావణ్య త్రిపాఠి అయితే ఇప్పుడు సినిమాలు చేసే పరిస్థితి లేదు. మరి ఆమె ఆల్రెడీ సతీ లీలావతి అనే ఓ మూవీని చేస్తోంది. ఆ చిత్రానికి సంబంధించిన షూటింగ్ చాలా వేగంగానే జరుగుతూ వచ్చింది. మరి ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌ను లావణ్య మధ్యలో వదిలేస్తుందా? లేదంటే ఆల్రెడీ షూటింగ్ ఫినిష్ అయిందా? అన్నది తెలియాల్సి ఉంది. మిస్టర్, ఘాజీ అంటూ వరుసగా చిత్రాలు చేసిన తరువాత వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం చివరకు ప్రేమగా మారి.. పెళ్లి వరకు దారి తీసిన సంగతి తెలిసిందే.

# తిరిగి వచ్చిన మ్యాన్ ఆఫ్ మాసెస్



ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబోలో పవర్ ఫుల్ మాస్ ఎంటర్టైనర్ రాబోతోన్న సంగతి తెలిసిందే. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ఈ ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ ఉంటుందని సమాచారం. ఇప్పటికే షూటింగ్‌ను స్టార్ట్ చేశాడు ప్రశాంత్ నీల్. రీసెంట్ గానే ఎన్టీఆర్ సెట్స్‌లోకి జాయిన్ అయిన సంగతి తెలిసిందే. ఈ మూవీకి కోసం ఎన్టీఆర్ తన లుక్ పూర్తిగా మార్చుకున్న సంగతి తెలిసిందే. పూర్తిగా బక్క చిక్కినట్టుగా స్లిమ్ లుక్‌లోకి మారిపోయాడు. ఇక ఎన్టీఆర్ ఇప్పుడు ఫస్ట్ షెడ్యూల్‌ను ఫినిష్ చేసుకున్నాడని సమాచారం. దీంతో వెంటనే హైదరాబాద్‌కు ఎన్టీఆర్ వచ్చేశాడు. ఎయిర్ పోర్టులో ఎన్టీఆర్ ఇలా కనిపించడంతో అలా కెమెరాలు క్లిక్‌మనిపించాయి.. ఆ ఫోటోలు వెంటనే నెట్టింట్లో వైరల్ కాసాగాయి. ఇక ఈ సమ్మర్‌లో ఫ్యామిలీతోనే ఎన్టీఆర్ ఉండబోతోన్నాడని టాక్.

లఎన్టీఆర్ అసలే దేవర తరువాత చాలా టైం తీసుకున్నాడు. కాస్త నిదానంగానే సినిమాల్ని మొదలు పెట్టాడు. దేవరకు మిక్స్ టాక్ వచ్చినా కూడా కలెక్షన్లలో మాత్రం అదరగొట్టేసింది. 500 కోట్ల క్లబ్బులో దేవర జాయిన్ అయిన సంగతి తెలిసిందే. ఇక దేవర మూవీ తరువాత ఎన్టీఆర్ కాస్త గ్యాప్ తీసుకున్నాడు. అంత లోపు ప్రశాంత్ నీల్ ప్రీ ప్రొడక్షన్ పనుల్ని చూసుకున్నాడు. ఆ గ్యాప్‌లోనే దేవర జపాన్ ప్రమోషన్స్‌ను ఎన్టీఆర్ చేసుకుని వచ్చాడు.దేవర ప్రమోషన్స్‌లో బయటకు రాని ఎన్టీఆర్.. మ్యాడ్ 2, అర్జున్ సన్ ఆఫ్ వైజయంతీ కోసం బయటకు వచ్చాడు. ఇక మ్యాడ్ 2 ఈవెంట్లో ఎన్టీఆర్ మాట్లాడిన మాటలు, ఇచ్చిన స్పీచులు ఎంతగానో వైరల్ అయ్యాయి. అప్పటి వరకు దేవర 2 మీద చాలా మందికి అనుమానాలు ఉండేవి. దేవర 2 కచ్చితంగా వస్తుందని ఎన్టీఆర్ బల్లగుద్ది మరీ చెప్పాడు. అయితే ఇప్పుడు మాత్రం వార్ 2, ప్రశాంత్ నీల్ ప్రాజెక్టుల్ని ఫినిష్ చేయాల్సి ఉందని అన్నాడు.

ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ తరువాత నెల్సన్‌తో ప్రాజెక్ట్ ఉంటుందని తెలుస్తోంది. ఇవన్నీ పూర్తి అయిన తరువాతే కొరటాల శివతో దేవర 2 మూవీని ఎన్టీఆర్ చేస్తాడు. ఇక ఈ ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ చిత్రానికి సంబంధించిన ఇతర క్యాస్టింగ్ వివరాలు అయితే బయటకు రావడం లేదు. హీరోయిన్, విలన్, ఇతర తారాగణం వంటి వాటిపై చిత్రయూనిట్ ఇంత వరకు అధికారికంగా ప్రకటనలు చేయడం లేదు. రవి బస్రూర్ మాత్రం ఇప్పటికే ఈ ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ గురించి హైప్ ఎక్కించేశాడు. ఈ చిత్రానికి డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉందని అందరికీ తెలిసిందే. మరి ఆ విషయాన్ని కూడా టీం ఇంకా కన్ఫామ్ చేయడం లేదు. చూస్తుంటే తారక్ బర్త్ డే (మే 20) సందర్భంగా చాలానే సర్ ప్రైజ్‌లు ఉండేలా కనిపిస్తోంది. వార్ 2, నీల్ ప్రాజెక్ట్ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్లు వస్తాయేమో చూడాలి.

# విజయ్‌కి వీరమల్లు టెన్షన్!



సరైన హిట్ లేని రౌడీ స్టార్ విజయ్ దేవరకొండకి 'కింగ్‌డమ్' మూవీ చాలా కీలకంగా మారింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి డైరెక్టర్. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే మూవీ ప్రమోషన్లు జోరందుకున్నాయి. అయితే ఇప్పుడు ఈ సినిమాని పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమా టెన్షన్ పడుతోంది. ఎందుకంటే ఆరోజే 'వీరమల్లు ' కూడా రిలీజ్ కానుందని టాక్ వినిపిస్తోంది. దీంతో 'కింగ్?డమ్' చిత్ర బృందం, విజయ్ ఫ్యాన్స్ డైలమాలో పడ్డారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్లో బిగ్గెస్ట్ పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతోంది 'హరిహర వీరమల్లు'. మార్చిలోనే రిలీజ్ కావాల్సిన ఈ సినిమాని 'మే 9'న విడుదల చేయనున్నట్లు గత నెలలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో తమ 'కింగ్‌డమ్' మూవీని మే 30న తీసుకొస్తున్నట్లు నిర్మాత నాగవంశీ ప్రకటించారు. అయితే పవన్ కళ్యాణ్ షూట్ పెండింగ్ ఉండటం, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తికాకపోవడంతో 'హరిహర వీరమల్లు' రిలీజ్‌పై మేకర్స్ ఎటూ తేల్చుకోలేకపోయారు. మే 9కి ఇంకా మూడు రోజులే ఉండటంతో ఈ మూవీ రిలీజ్ కష్టం అన్నది ఫిక్స్ అయిపోయింది. తాజాగా పవన్ కళ్యాణ్ తాజాగా సెట్‌లోకి అడుగుపెట్టడంతో 'వీరమల్లు' మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చింది.

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో వస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా విడుదల తేదీని దృష్టిలో ఉంచుకుని, విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' చిత్రం వాయిదా పడే అవకాశం ఉందని టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ నెల 30న విడుదల కావాల్సిన కింగ్‌డమ్.. అదే సమయానికి హరిహర వీరమల్లు రిలీజ్ అవుతుందన్న వార్తలతో బరిలోకి దిగడంపై ఆలోచనలో పడినట్లు సమాచారం. దీనిపై మేకర్స్ నుంచి కొంతకాలంగా

# సీన్‌లోకి సాయి కుమార్.. నిజమేనంటూ కృష్ణవంశీ క్లారిటీ





మీకో విషయం తెలుసా.. ఈ సినిమాలో సాయికుమార్ గారి పాత్రకి మొదట రోజా ఫేమ్ అరవింద్ స్వామి గారిని సంప్రదిస్తే నో చెప్పారట.. అది నిజమేనా?.. పాకం గారి తేనెలో పడ్డట్లు అద్భుతమైన క్యారక్టర్ మా సాయికుమార్ గారిని వరించింది అనేది ఎంత వరకూ వాస్తవం..? ఈ ప్రశ్నలకు మీరే జవాబు చెప్పాలి' అంటూ కృష్ణవంశీని ట్యాగ్ చేసి అడిగాడు. దానికి స్పందించిన కృష్ణవంశీ 'కరెక్ట్ అండీ' అంటూ దండం పెడుతున్నట్లు సింబల్ యాడ్ చేస్తూ రిప్లయ్ ఇచ్చారు. దీన్ని బట్టి అరవింద స్వామి మంచి రోల్‌ని మిస్ చేసుకున్నాడనే చెప్పాలి. 'అంత:పురం' సినిమాలో ఓ విశేషం ఉంటుంది. ఇందులో సాయికుమార్, సౌందర్య మధ్య సముద్రంలో ఓ రొమాంటిక్ సాంగ్ ఉంటుంది. 'అసలేం గుర్తుకురాదు నా కన్నుల ముందు నువ్వు ఉండగా.. అంటూ సింగర్ చిత్ర ఆలపించిన ఎవర్‌గ్రీన్ సాంగ్‌లో సౌందర్య చీర రంగులు మారుతూ ఉంటుంది. అప్పట్లో ఆ సాంగ్ ప్రేక్షకులకు భలేగా అనిపించింది. ఈ విషయాన్ని ఇటీవల ఓ నెటిజన్ కృష్ణవంశీని అడిగారు. 'ఈ చీర రంగులు మార్చే కాన్సెప్ట్ భలేగా చాలా కొత్తగా ఉంది. ఈ ఐడియా మీకు ఎలా వచ్చింది సార్?' అని నెటిజన్ అడగ్గా... ఇందుకు ఆయన స్పందిస్తూ.. అది తమ క్రియేటివిటీ కాదని, మూవీ రిలీజ్ తర్వాత జెమిని టీవీ ఎడిటర్ దాన్ని అలా ఎడిట్ చేశాడని చెప్పారు.

క్రియేటివ్ డైరెక్టర్‌గా పేరొందిన కృష్ణవంశీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గులాబీ, నిన్నే పెళ్లాడతా, మురారి, ఖడ్గం, అంతఃపురం, చందమామ, శ్రీఆంజనేయం, రాఖీ, సింధూరం వంటి సినిమాలు ఆయనలోని క్రియేటివీకి నిదర్శనంగా నిలుస్తాయి. ముఖ్యంగా 1998లో వచ్చిన 'అంతఃపురం' సినిమా కృష్ణవంశీ క్రేజ్‌ని పదింతలు చేసింది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా సృష్టించిన రికార్డులు అన్నీఇన్నీ కావు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై పి. కిరణ్ నిర్మించిన ఈ సినిమాని 2003 లో షారుఖ్ ఖాన్, కరిష్మా కపూర్ ముఖ్య పాత్రల్లో శక్తి: ది పవర్ అనే పేరుతో హిందీలో రీమేక్ ఛేశారు. ప్రకాశ్‌రాజ్, సాయికుమార్, సౌందర్య, జగపతిబాబులకు ఈ మూవీ ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చింది. ఇళయరాజా అందించిన సంగీతం మూవీని మరోస్థాయికి తీసుకెళ్లింది.

తాజాగా ఈ సినిమా క్లిప్పింగ్‌ని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన 'బాలు సామాన్యుడు' అనే ఓ నెటిజన్.. 'అంత:పురం' విశేషాలను పంచుకున్నాడు. అది ఆయన మాటల్లోనే ' అంత:పురం' ఈ సినిమాని డిజిటల్ మిక్సింగ్ చేసి మరలా రిలీజ్ చేయండయ్యా.. మహా ప్రభు.. కొన్నిసార్లు సినిమా ప్రేమికుడైన నాలాంటి వాళ్లు కోపం కట్టలు తెంచుకోని అంటే గింటే వాళ్లనీ వీళ్లనీ కాదు..

మా క్రిష్ణ వంశీ గారినే అనాలి.. ఈ మనిషి తిన్నగా ఉండకుండా.. అమ్మ, నాన్న, అక్క, చెల్లి, తమ్ముడు, బాబాయ్, పిన్ని, బావ, బామ్మర్ది, వదిన, మరదలు ఇలా ఉమ్మడి కుటుంబాలలో ఉండే అన్ని రకాల హ్యూమన్ ఏమోషన్స్‌ని 90ల్లో పుట్టిన నా లాంటి వాళ్ల మెదళ్ళలోకి చోప్పించేసారు. దాంతో ఈ కమర్షియల్ ఫోన్ పే, గులాబ్ జామ్ పే లాంటి పూర్ హ్యూమన్ ఏమోషన్స్ జమానాలో ఇమడలేక, స్వతహాగా వచ్చిన ఏమోషన్స్ కి దూరం కాలేక నరకం చూస్తున్నాం.. ఏమోషనల్ అయిన ప్రతిసారి మిమ్మల్నే తిట్టుకుంటా వంశీ గారు...

# 'రెట్రో' చూసి అభినందించిన రజినీ..



సూర్య రెట్రో మూవీతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అయితే రాబట్టుకోలేకపోయాడు. అటు తమిళం లోనూ ప్రభావం చూపించడం లేదు. తెలుగులో అయితే మరీ దారుణంగా పరిస్థితి ఉంది. హిట్ 3 హవాలో రెట్రో కొట్టుకుపోయింది. ఇక తమిళంలో అయినా స్టడీగా వసూళ్లను సాధిస్తుందని అనుకుంటే.. చెప్పుకునే స్థాయిలో కూడా రావడం లేదనిపిస్తోంది. సూర్య రెట్రోకి తమిళంలో డే వన్ 17 కోట్లకు వచ్చాయని అన్నారు. మొత్తంగా చూసుకుంటే 45 కోట్ల ఓపెనింగ్స్ వచ్చాయని ప్రకటించారు. కానీ ఇంత వరకు మళ్లీ కలెక్షన్లకు సంబంధించిన అప్డేట్ ఇవ్వలేదు.

రెట్రో మూవీని అంతా డిజాస్టర్ అని చెప్పేస్తున్నారు. ఆల్రెడీ సోషల్ మీడియాలో అయితే రెట్రో ఓ డిజాస్టర్ అనే ట్రెండ్ నడిచేసింది. కార్తిక్ సుబ్బరాజ్‌కు ఇక అవకాశాలు ఇచ్చి కూడా వృథానే అని అంటున్నారు. ఎన్ని సార్లు ఛాన్స్ ఇచ్చినా కూడా తనని తాను ప్రూవ్ చేసుకోలేకపోతోన్నాడని, కమర్షియల్‌గా సక్సెస్ కాలేకపోతోన్నాడని చెబుతున్నారు. ఇక సూర్య అయితే తన పడిన కష్టానికి ఈ మధ్య సరైన ఫలితం రావడం లేదు. ఓటీటీలో మాత్రం సూర్యకు కరోనా టైంలో మంచి క్రేజ్ ఏర్పడింది. జై భీం, ఆకాశం నీ హద్దురా అంటూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఆ తరువాత థియేటర్లోకి తీసుకు వచ్చిన ప్రతీ చిత్రం డిజాస్టర్ అవుతూనే ఉంది. ఇప్పుడు ఈ రెట్రో సైతం బెడిసి కొట్టేసిందని చెప్పుకోవచ్చు. చివరగా కంగువా అంటూ కోలీవుడ్‌ను పెద్ద దెబ్బ కొట్టేశారు. ఆ సినిమా దారుణమైన ఫలితాన్ని మూటగట్టుకుంది. ఇక ఇప్పుడు రెట్రో అంటూ సూర్య మరోసారి అభిమానుల్ని నిరాశపర్చాడు.

# వాళ్లు ఏం చెప్తే అది చేస్తా



'రాబిన్‌హుడ్' సినిమాలో ఐటెం సాంగ్‌పై చెలరేగిన వివాదంపై నటి కేతికా శర్మ ఎట్టకేలకు స్పందించింది. నటిగా విభిన్న పాత్రలు చేయాలని తన కోరికని.. అందులో భాగంగానే ఐటెం సాంగ్ చేశానని చెప్పింది. నటనలో గ్లామర్ కూడా ఓ భాగమేనని.. దాన్ని తప్పుగా చూడొద్దని చెప్పింది. కథలో అవకాశం ఉంది కాబట్టే ఐటెం సాంగ్ ఒప్పుకున్నానని... డైరెక్టర్ ఏది చెబితే అది చేయడమే తన పని అని స్పష్టం చేసింది. తాజాగా 'సింగిల్' మూవీ ప్రమోషన్లో పాల్గొన్న కేతికా శర్మ ఆ వివాదం గురించి స్పందించింది.

పూరి జగన్నాథ్ కొడుకు ఆకాష్ పూరీ 'రొమాంటిక్' చిత్రంతో వెండితెరకు పరిచయమైంది ఢిల్లీ బ్యూటీ కేతికా శర్మ. ఆ మూవీలో ఆమెకు గ్లామర్ పరంగా మంచి మార్కులే పడినా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. ఆ తర్వాత నాగశౌర్యతో 'లక్ష్య', వైష్ణవ్ తేజ్‌తో 'రంగ రంగ వైభవంగా', సాయిధరమ్ తేజ్ పక్కన 'బ్రో' మూవీస్‌లో నటించినా ఒక్కటి కూడా హిట్ కాకపోవడంతో అన్‌లక్కీ గర్ల్‌గా మారిపోయింది. టాలీవుడ్‌లో నాలుగేళ్లుగా హిట్టు కోసం దండయాత్ర చేస్తోన్న కేతిక... ఐటెమ్ గర్ల్‌గా మారినా లక్ కలిసిరాలేదు. 'రాబిన్‌హుడ్' మూవీలో'అదిదా సర్‌ప్రైజు' అంటూ అందచందాలతో రెచ్చిపోయినా ఆ సినిమా డిజాస్టర్ కావడంతో ఆమెను పట్టించుకున్నవారే లేరు. అయితే ఆమె వేసిన హుక్ స్టెప్పులు మాత్రం వివాదాస్పదమయ్యాయి.

ఆ సాంగ్‌లో కేతిక స్టెప్పులు అసభ్యకరంగా ఉన్నాయని డ్యాన్స్ కంపోజ్ చేసి శేఖర్ మాస్టర్, మూవీ యూనిట్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ వివాదాన్ని మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని మేకర్స్‌కి నోటీసులు జారీచేయడంతో ఆ స్టెప్పుని తొలగించారు. ప్రస్తుతం 'సింగిల్' మూవీ ప్రమోషన్లో ఉన్న కేతికా శర్మని ఆ పాట వివాదం గురించి మీడియా ప్రశ్నించగా సమాధానం ఇచ్చింది. 'స్టెప్పుల సంగతి నాకు తెలీదు. డైరెక్టర్ చెప్పినట్లు చేయడమే నా పని. నేను డైరెక్టర్ల నటిని. షూటింగ్‌లో వాళ్లకి కంప్లీట్‌గా సరెండర్ అయిపోతా. వాళ్లు చెప్పింది చేయడం తప్ప నేను పెద్దగా ఏదీ ఆలోచించను. సినిమా నచ్చితే ప్రేక్షకులు ఎంత ఎంజాయ్ చేస్తారో.. నచ్చకపోతే అంతకంటే ఎక్కువ విమర్శిస్తారని నాకు తెలుసు. ఆ ఐటెం సాంగ్‌కి వచ్చిన మిక్స్‌డ్ రెస్పాన్స్, వివాదం గురించి నాకు కూడా అవగాహన ఉంది. నటిగా విభిన్న పాత్రలు చేయాలని నా కోరిక. ప్రత్యేక గీతాల్లో నటించడం తప్పేమీ కాదు. అది కూడా కథలో భాగమే. గ్లామర్ అనేది తప్పుగా చూడకూడదు. అది కూడా నటనలో ఒక భాగమే. ఆ స్టెప్పుపై నాకు మొదట్లో డౌట్ వచ్చింది కానీ డైరెక్టర్ చెప్పడంతో ఒప్పుకున్నాను' చెప్పుకొచ్చింది కేతికా శర్మ.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,